జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 28 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 202 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా

నేటి నుంచి సేవలు యథాతథం

బ్యాంక్ ఎంప్లాయిస్ సమ్మె చివరి నిమిషంలో వాయిదా పడింది. సోమవారం, మంగళ , బుధవారాల్లో జరగాల్సిన సమ్మెను వాయిదా వేస్తున్నట్లు యునైటెడ్ ఫోరమ్స్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆదివారం రాత్రి ప్రకటించింది. శనివారం సెలవుపై - ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ కలిసి ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నాయి. ఆ కమిటీ

మిగతా 2లో..

మేడారం మినీ జాతర తేదీల ప్రకటన

2027 ఫిబ్రవరి 17 నుండి మినీ జాతర ప్రారంభం

వన దేవతలు మేడారం సమ్మక్క సారక్క భక్తులకు వడ్డెర పూజారుల సంఘం శుభవార్త అందించింది. మినీ మేడారం జాతర నిర్వహణ తేదీలు అధికారికంగా ఖరారయ్యాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మేడారంలో జరిగే శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ జాతర ఫిబ్రవరి 17న ప్రారంభం కానుందని "మేడారంలోని పూజారుల (వడ్డెలు) సంఘం తెలిపింది. ప్రతినిధులు, నాయకులు

మిగతా 2లో..

సీఈసీ రాజీనామాకు పెరుగుతున్న డిమాండ్

- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనలు
- ఈసీ ప్రకటనపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- జ్ఞానేశ్ కుమార్‌ను అంపైర్‌గా కూర్చోబెట్టారు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై రాహుల్ ఆరోపణలు
- మిగతా 10.2 కోట్ల మంది ఓటర్ల సంగతేంటి?
- సర్ చుట్టూ ముదురుతున్న మరింత వివాదం
- లక్షలాది మంది ఓటర్ల హక్కులను కాలరాస్తున్నారు
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జైరాం రమేశ్ విమర్శలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేయాలి..
- మోదీ గెలిచిన వారణాసిలో రీపోలింగ్ జరపాలి
- కాంగ్రెస్ నేత అజయ్ రాయ్ డిమాండ్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) వ్యవహారంపై కాంగ్రెస్, ఎన్నికల సంఘం మధ్య వివాదం మరింత ముదురుతోంది. సర్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం ప్రకటించిన అరకొర చర్యలు సమస్యకు పరిష్కారం కాదని, ఇప్పటికే జరిగిన పరిణామాలపై నష్ట నివారణ ప్రయత్నమేనని (డ్యామేజ్ కంట్రోల్) కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. శుక్రవారం రాత్రి విడుదల చేసిన పత్రికా ప్రకటన తన తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికి చేసిన వృథా ప్రయత్నం అని స్పష్టం చేసింది.

మిగతా 2లో..

ఉగ్రవాదాన్ని భారత్ ఉపేక్షించదు

- భారత్ వైపు కన్నెత్తి చూస్తే తీవ్రమైన రిజల్ట్
- ఆపరేషన్ సిందూర్ లాంటి ఫలితాలు తప్పవు
- భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- 'మన్ కీ బాత్'లో ఉగ్రవాదంపై మోదీ ప్రస్తావన

పాకిస్తాన్‌పై తొలిసారి చేసిన సర్జికల్ దాడులకు 10 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ వైపు కన్నెత్తి చూస్తే రిజల్ట్ ఎలా ఉంటుందంటే.. పాకిస్తాన్‌పై చేసిన సర్జికల్ స్ట్రైక్స్ నుంచి ఇటీవల చేసిన ఆపరేషన్ సిందూర్ లాంటి ఫలితాలు తప్పవన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 138వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఉగ్రవాదం, పాక్ గురించి మాట్లాడారు. ఆదివారం (సెప్టెంబర్ 27) నాడు

మిగతా 2లో..

41 కొత్త బార్లకు గ్రీన్ సిగ్నల్..

వచ్చే నెల 12 వరకు దరఖాస్తులు

రాష్ట్రంలో కొత్త బార్ లైసెన్సుల కోసం తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 41 కొత్త 2బీ బార్ లైసెన్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ తాజాగా ఒక ప్రకటన జారీ చేసింది. ఇందులో తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి ప్రాంతాల్లోనే 14 బార్లకు లైసెన్సులు ఇవ్వనున్నారు. మిగిలిన 27 బార్లు వివిధ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఏర్పాటు కానున్నాయి. కొత్త బార్ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకునే వారు ఒక్కో దరఖాస్తుకు రూ.1 లక్ష రుసుము చెల్లించాలి.

మిగతా 2లో..

ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

భారత్‌కు బలమైన ఎల్‌నినో హెచ్చరికలు..

- 2027 వరకు వాతావరణంపై తీవ్ర ప్రభావం
- ఉష్ణోగ్రతలు, వర్షపాతం నమూనాల్లో మార్పులు
- వ్యవసాయం, నీటి వనరులపై అధిక ప్రభావం
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు

ప్రపంచ వాతావరణ సంస్థ తాజా నివేదిక ప్రకారం.. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్‌నినో రానున్న నెలల్లో మరింత తీవ్ర స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. ఈ ప్రభావం 2027 ఫిబ్రవరి వరకు కొనసాగేందుకు దాదాపు 100 శాతం అవకాశం ఉ ందని ప్రపంచ వాతావరణ సంస్థ తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి ఎల్‌నినో చాలా బలమైన స్థాయికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. అయితే ఎల్‌నినో తీవ్రత ఎక్కువగా ఉందని చెప్పడం మాత్రమే భారత్‌లో ఒకే రకమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని అర్థం కాదు. ఏ ప్రాంతంలో ఎలాంటి ప్రభావం ఉ ంటుందనేది సీజన్, ఇతర సముద్ర ఉష్ణోగ్రతలు, వాతావరణ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల రానున్న నెలల్లో ఉష్ణోగ్రతలు, వర్షపాతం నమూనాల్లో మార్పులకు అవకాశం ఉందని చూడాలి.



ప్రపంచ వాతావరణ సంస్థ తాజా నివేదిక ప్రకారం.. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్‌నినో రానున్న నెలల్లో మరింత తీవ్ర స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. ఈ ప్రభావం 2027 ఫిబ్రవరి వరకు కొనసాగేందుకు దాదాపు 100 శాతం అవకాశం ఉ ందని ప్రపంచ వాతావరణ సంస్థ తెలిపింది. ఈ ఏడాది చివరి నాటికి ఎల్‌నినో చాలా బలమైన స్థాయికి చేరుకునే అవకాశం ఉ ందని పేర్కొంది. అయితే ఎల్‌నినో తీవ్రత ఎక్కువగా ఉందని చెప్పడం మాత్రమే భారత్‌లో ఒకే రకమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని అర్థం కాదు. ఏ ప్రాంతంలో ఎలాంటి ప్రభావం ఉ ంటుందనేది సీజన్, ఇతర సముద్ర ఉష్ణోగ్రతలు, వాతావరణ వ్యవస్థలపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల రానున్న నెలల్లో ఉ ష్ణోగ్రతలు, వర్షపాతం నమూనాల్లో మార్పులకు అవకాశం ఉందని చూడాలి. ఈ నివేదికలో పేర్కొన్న మరణాల గణాంకాలు వట్టి మాటలు కాదని, దీని వెనుక పక్కా శాస్త్రీయ విశ్లేషణ, పరిశోధనా పద్ధతులు ఉన్నాయని గ్రోవర్ కోపెక్ స్పష్టం చేశారు. ఈ అంచనాకు ప్రధానంగా రెండు ప్రాతిపదికలు తీసుకున్నట్లు వివరించారు. అందులో ఒకటి కాలానుగుణ ఉష్ణోగ్రత అంచనాలు, రెండోది ఉష్ణోగ్రతలకు, మరణాలకు మధ్య ఉన్న సంబంధం ఆధారంగా ఈ నివేదికను తయారు చేసినట్లు చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా అత్యంత

యూఎల్‌సీ దరఖాస్తులను క్రమబద్ధీకరిస్తాం

త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడి

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్హత ఉన్న యూఎల్‌సీ కేసులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా క్రమబద్ధీకరించాలని రెవెన్యూ యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. యూఎల్‌సీ భూములకు సంబంధించి గతంలోనే 2016లోనే జీవో జారీ చేసినప్పటికీ, గత ప్రభుత్వం దానిని అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 22-ఏ నిషేధిత భూముల చిక్కుముడులను తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ, బాధితులకు వేగంగా ఊరట కలిగిస్తోందని

మిగతా 2లో..

భారత రైల్వేలో కొత్త శకం..

దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలు సబర్మతిలో ప్రారంభించిన అమిత్ షా

భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం సబర్మతిలో జెండా ఊపి ప్రారంభించారు. రైల్వే కార్యకలాపాల్లో డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా ఎల్ఎన్‌జీ వాడకానికి ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టింది. సాంప్రదాయ డీజిల్ ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం డ్రైవింగ్ పవర్ కార్స్ ఇంజిన్లను డీజిల్-ప్లస్-ఎల్ఎన్‌జీ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్‌గా అభివృద్ధి చేశారు. సబర్మతి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ డిపోలో 1,400 హార్స్‌పవర్ సామర్థ్యం గల రెండు డీపీసీలను ఈ కొత్త విధానానికి

మిగతా 2లో..

15,000 పరుగుల మైలురాయి

కోహ్లీ వన్డే క్రికెట్‌లో మరో అరుదైన రికార్డు

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్‌లో మరో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. వెస్టిండీస్‌తో తిరువనంతపురంలో ఆదివారం జరిగిన తొలి వన్డేలో అద్భుత శతకం (139 నాటౌట్) సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలోనే వన్డేల్లో 15,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారత ఆటగాడిగా, ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. మ్యాచ్ అనంతరం తన రికార్డుపై స్పందించిన కోహ్లీ, మైలురాళ్ల కంటే జట్టు విజయాలే తనకు ముఖ్యమని స్పష్టం చేశాడు. "నా దృష్టి ఇలాంటి మైలురాళ్లపై ఉండదు. జట్టు అవసరాలకు తగ్గట్టు ఆడటంపైనే దృష్టి పెడతాను. ఈ క్రమంలో రికార్డులు వాటంతట అవే వస్తాయి. ఇన్నేళ్లుగా దేశం

మిగతా 12లో..

రైతన్నకు కాంగ్రెస్ ఇచ్చిన మాట ఏమైంది?

8 వేల ఎకరాల భూమిపై శ్వేతపత్రం ఏది?
నేతన్నల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు?
నిలిచిన చేనేత పథకాలు పునరుద్ధరించాలి
రైతు బంధు, రుణమాఫీ హామీల అమలెక్కడ?
మీరు హామీల అమలు తేదీలను ప్రకటించాలి
సిరిసిల్ల వెళుతున్న సిఎంకు కేటీఆర్ లేఖ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్ల తర్వాత తొలిసారిగా సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలతో స్వాగతం పలికారు. కేవలం రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకు పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘమైన బహిరంగ లేఖను విడుదల చేశారు. అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల

మిగతా 12లో..

ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఇవ్వకుండా నిద్రపోతున్నారు

- పంటలు పండితే కొనాల్సి వస్తుందని పన్నాగం
- దాదాపు 40 శాతానికి పైగా పంటనష్టం జరిగింది
- ఉమ్మడి పాలమూరు జిల్లా పర్యటనలో కేటీఆర్
- రేవంత్‌కు కాంగ్రెసోళ్ల ఇళ్లు కూల్చే దమ్ము లేదు
- వానపాములు కూడా నాగుపాముల్లా బుసలు
- టైం వచ్చినప్పుడు వానపాముల పని పడతాం

సాగునీరున్నా పంటలకు ఇవ్వకుండా అవి ఎండిపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి తమాషా చూస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో దాదాపు 40 శాతానికి పైగా పంటనష్టం జరిగిందని వాపోయారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశీటిక్యాలలో రైతులను కలిసి పత్తి, మక్క పంటలను పరిశీలించి వారి సమస్యలు

మిగతా 12లో..

సంపాదకీయం

ఆదాయ వృద్ధి మందగమనం

నేటి పరిస్థితిల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మందగమనం దిశగా పయనిస్తుందానే చెప్పాలి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా ప్రశంసలు అందుకున్న తెలంగాణ, నేడు ఆదాయ వృద్ధిలో ఆందోళనకరమైన మందగమనాన్ని చవిచూస్తున్నది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొమ్మిదిన్నరేండ్ల కొనసాగిన బలమైన ఆర్థిక విస్తరణ తర్వాత, 2023-24 అనంతర కాలంలో రాష్ట్ర ఆదాయ వృద్ధి తిరోగమిస్తున్నది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. అందులో అస్థిరమైన బడ్జెట్ నిర్వహణ ప్రధానమైనది. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాల్సిన భారీ ప్రాజెక్టులు పూర్తి కాలేదు, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోలేదు. ఆర్థిక వృద్ధిలో మందగమనం కేవలం అంకెల్లో కనిపించే తగ్గుదల మాత్రమే కాదు, పెట్టుబడికి- దాని ఫలితానికి మధ్య, ఖర్చుకు-ఉత్పాదకతకు మధ్య ఏర్పడిన లోతైన అగాధాన్ని ప్రతిబింబిస్తున్నది. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 2023 వరకు తెలంగాణ ఆర్థిక ప్రస్థానం ఆశావహ వాతావరణంలో వేగవంతమైన విస్తరణతో ముందుకు సాగింది. రాష్ట్ర ఆదాయం ఏటేటా రెండంకెల స్థాయిలో పెరిగింది. 2021లో ఇది గరిష్ఠంగా 27.6 శాతానికి చేరుకున్నది. సాగునీరు, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. దీంతో రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధిని సాధించింది. ముఖ్యంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ వంటి ప్రాజెక్టులు గేమ్ చేంజర్లుగా నిలిచాయి. లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం, వ్యవసాయాన్ని స్థిరీకరించడం, గ్రామీణ సౌభాగ్యానికి ఆసరాగా నిలువడం ప్రభుత్వ లక్ష్యాలుగా ఉన్నాయి. అదే సమయంలో హైదరాబాద్ ఫార్మాసిటీ, జహీరాబాద్ నిమ్జ్ వంటి పారిశ్రామిక కార్యక్రమాలు తెలంగాణను తయారీరంగ కేంద్రంగా నిలబెడుతాయనే విశ్వాసం సర్వత్రా నెలకొన్నది. 2022-23 నాటికి రాష్ట్రం రూ.5,994 కోట్ల రెవెన్యూ మిగులును నమోదు చేసింది. రాష్ట్ర రుణం-జీఎస్‌డీపీ నిష్పత్తి కూడా నిర్వహించదగిన స్థాయిలోనే ఉన్నది. ఆర్థికంగా రాష్ట్రంలో ఆశావహ వాతావరణం స్పష్టంగా కనిపించింది.తెలంగాణ సాగునీటి రంగంలో భారీ ఖర్చు చేయడం, అదే సమయంలో ప్రాజెక్టులు పూర్తిలో నిర్లక్ష్యం చేసిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది. 2023 మార్చి నాటికే అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో చివరి దశకు చేరుకున్నాయి. మొత్తం 20 ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు ఇంకా పూర్తి కావాల్సి ఉండింది. వీటి మొత్తం అంచనా వ్యయం రూ.1.02 లక్షల కోట్ల నుంచి రూ.2.06 లక్షల కోట్లకు పెరిగింది. వీటిపై ఇప్పటికే రూ.1.73 లక్షల కోట్లు ఖర్చు అయింది. వీటిలో దాదాపు అన్నీ తుదిదశలోనే ఉన్నాయి. ఈ నిర్లక్ష్య ప్రభావం తీవ్రంగా కనిపిస్తున్నది. పెరిగిన వ్యయాలు రుణసేవల ప్రాధాన్యతను పెంచాయి. ప్రయోజనాలు ఆలస్యం కావడంతో సాగునీటి విస్తీర్ణం, వ్యవసాయ ఉత్పత్తి పెరుగలేదు. గ్రామీణ ప్రాంతాల్లో తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. మొత్తంగా సాగునీటి రంగం భారీ పెట్టుబడులను వినియోగించుకున్నది. కానీ పెట్టుబడిపై రాబడులు రావాల్సిన చివరి దశలో ప్రాజెక్టులు నిలిచిపోయాయి. పూర్తికాని మూలధన నిర్మాణం ద్వారా ఆర్థిక వనరులు వృథా కావడానికి ఇదొక స్పష్టమైన ఉదాహరణగా చెప్పవచ్చు. ఒకవేళ 2023 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి ఉంటే, దాదాపు రూ.30,000-40,000 కోట్ల అదనపు ఆర్థిక వ్యయంతో చాలా ప్రధానమైన ప్రాజెక్టులు 2027-28 నాటికి పూర్తయ్యేవి. ప్రాజెక్టులు పూర్తయి ఉంటే లక్షలాది ఎకరాలకు సాగునీటి సామర్థ్యం అందుబాటులోకి వచ్చేది. వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, జీఎస్టీ ఆదాయ పెరుగుదల మునుపటి క్రమంలో ఉండేది. తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం లభించేది. 2023 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇచ్చి ఉంటే, 2027-28 నాటికి తెలంగాణ ఆర్థిక పరిస్థితిలో కీలక మలుపు కనిపించేది. ఆర్థిక వృద్ధికి సాగునీరు ప్రధాన కారణంగా నిలిచేది. కానీ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడంలో ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం ఆర్థికంగా నష్టాలను కలిగించింది. ఏదేమైనా అన్ని విధాలుగా పుంజుకొని రాష్ట్రం ఆర్థికంగా బలపడాలని నిపుణులు భావిస్తున్నారు.

ఉగ్రవాదాన్ని భారత్ ఉపేక్షించదు

మొదటిపేజీ తరువాయి..

మన్ కీ బాత్ కార్యక్రమంలో నరేంద్ర మోదీ మాట్లాడుతూ, మొదట పీఓకేలో, ఆపై కొంతకాలానికి బాలాకోట్‌లో భారత్ చేసిన సర్జికల్ స్ట్రైక్స్‌ను చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయిందని అన్నారు. మన దేశానికి ఉగ్రవాద వ్యతిరేక విధానం ఉందని, ఈ దాడి ద్వారా ఆ సందేశం అందరికీ చేరుకుందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశప్రజలందరికీ స్వాగతం పలుకుతున్నాను. 'మన్ కీ బాత్'లో దేశవాసుల సానుకూల ప్రయత్నాలకు వేదిక కల్పిస్తున్నాం. దేశం సాధించిన విజయాల గురించి చర్చించుకుందాం. దేశం సాధించిన అలాంటి ఒక గొప్ప చారిత్రాత్మక విజయానికి మరో 24 గంటల్లో 10 ఏళ్లు పూర్తి కాబోతున్నాయి. ఆ విజయమే పాక్ మీద చేసిన సర్జికల్ స్ట్రైక్' అని పేర్కొన్నారు.ప్రధానిమోదీ 2016 సెప్టెంబర్ 28-29 రాత్రిని గుర్తుచేసుకున్నారు. జమ్మూ కశ్మీర్‌లోని ఉరీ సెక్టార్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిచర్యగా.. దాదాపు పదేళ్ల క్రితం 2016 సెప్టెంబర్ 28-29న భారత సైన్యం పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ చేసింది. ఎల్ఓసీ (రాఖీజ) దాటి వెళ్లి మన వీర జవాన్లు ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపిన తీరు చూసి ప్రపంచం ఆశ్చర్యపోయింది. సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా భారత్ తన ఉగ్రవాద వ్యతిరేక విధానానికి సంబంధించి ఒక కొత్త ఉదాహరణను ప్రపంచానికి చాటి చెప్పిందని అన్నారు. 2019 ఫిబ్రవరిలో పాక్ చేసిన పుల్వామా దాడిలో భారత సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు. అందుకు ప్రతీకారంగా భారత్ పాకిస్తాన్‌లోని బాలాకోట్ ప్రాంతంలో భారత వాయుసేన మరోసారి సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది. తమ జోలికొస్తే శత్రువులను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

ఉగ్రదాడుల కారణంగా భారత్ సుదీర్ఘకాలంగా అనుభవించిన వేదనకు సర్జికల్ స్ట్రైక్ సమాధానమని ఆయన తెలిపారు. గత దశాబ్ద కాలంలో భారత్ మారిన వ్యూహాన్ని ప్రస్తావిస్తూ.. బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్ నుండి 'ఆపరేషన్ సిందూర్' వరకు భారత్ పదేపదే ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందన్నారు. ఉగ్రవాదులు భారత్‌పై కన్నేస్తే వారికి తగిన రీతిలో బుద్ధి చెబుతామని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. దేశంలో పాత రోజులను ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. 'ఒకప్పుడు భారత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరగడం చాలా సాధారణం మారిపోయింది. ఈ సెప్టెంబర్ నెలలోనే, అంటే సెప్టెంబర్ 13, 2008న ఢిల్లీలో జరిగిన వరుస పేలుళ్లలో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత కొద్ది వారాలకే ముంబైలో 26/11 ఉగ్రవాద దాడి జరిగిందని' అన్నారు. గతంలో ప్రతి ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వచ్చేవని, కానీ అలాంటివి చేయకుండా కాలం గడిచిపోయేలా చూసేవారని మోదీ అన్నారు. కానీ నేటి భారత్ ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానంతో దూసుకెళ్తోందని, దీని ఫలితాలను కూడా మనం ప్రత్యక్షంగా చూస్తున్నామని పేర్కొన్నారు.

భారత రైల్వేలో కొత్త శకం..

మొదటిపేజీ తరువాయి..

మార్చారు. ఈ టెక్నాలజీ పనితీరును నిర్ధారించుకునేందుకు, మార్పిడి చేసిన రెండు డీపీసీలపై 2,000 కిలోమీటర్లకు పైగా ఫీల్డ్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తి చేశారు. రైల్వే శాఖ విడుదల చేసిన ట్రయల్ డేటా ప్రకారం, ఈ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్ ద్వారా డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించవచ్చు. దీనివల్ల ఇంధన ఖర్చు గణనీయంగా ఆదా అవ్వడంతో పాటు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల వంటి కాలుష్య కారకాల ఉద్గారాలు కూడా తగ్గుతాయి. ఒక డీపీసీపై ఏటా రూ.11.9 లక్షలు, ఎనిమిది కోచ్‌ల రైలుపై సుమారు రూ.23.9 లక్షల వరకు ఆదా అవుతుందని రైల్వే శాఖ అంచనా వేసింది. ప్రతి డీపీసీలో 2,200 లీటర్ల సామర్థ్యంతో కూడిన ఎల్ఎన్‌జీ ట్యాంకును అమర్చారు. ఇందులో 850-900 కిలోల వరకు ఎల్ఎన్‌జీని నింపవచ్చు. ఒక్కసారి ట్యాంకును పూర్తిగా నింపితే రైలు సుమారు 1,600 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా రూ.1,542 కోట్లకు పైగా విలువైన పలు రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో భాగంగా సబర్మతిలో రూ.700 కోట్లతో నిర్మించిన లోకోమోటివ్ నిర్వహణ షెడ్‌ను ప్రారంభించి, ఒక ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ను జెండా ఊపి పంపించారు.

ముంచుకొస్తున్న ఎల్‌నినో ముప్పు

మొదటిపేజీ తరువాయి..

విశ్వసనీయమైన యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం- రేంజ్ వెదర్ ఫోర్కాస్ట్స్ వ్యవస్థ నుంచి ఉష్ణోగ్రత అంచనాలను సేకరించినట్లు గ్రోవర్ కోపెక్ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న పలు రకాల వాతావరణ సూచనలతో పోలిస్తే, ఈ వ్యవస్థ చూపించే అంచనాలు వాస్తవిక దృక్పథంతో ఉంటాయని చెప్పారు. కేవలం ఉష్ణోగ్రతలు పెరగడమే కాకుండా, మానవ ఆరోగ్యంపై అవి ఏ విధంగా ప్రభావం చూపుతాయనే దానిపై గతంలో లోతైన పరిశోధన జరిగింది. నవంబర్ 2022లో ప్రఖ్యాత 'క్వార్టర్లీ జర్నల్ ఆఫ్ ఎకనామిక్స్' పత్రికలో ప్రచురితమైన పరిశోధనా సూత్రాన్ని ఇక్కడ ప్రాతిపదికగా తీసుకున్నట్లు వెల్లడించారు. గతంలో సుదూర భవిష్యత్తు కోసం వాతావరణ నమూనాలను అంచనా వేయడానికి వాడిన ఈ ఫార్ములానే ఇప్పుడు తాము కూడా ఉపయోగించామని పేర్కొన్నారు. ఈ అధ్యయనం కోసం 1996 నుంచి 2025 వరకు గల నిర్దిష్ట ఉష్ణోగ్రతల కాలపరిమితిని పరిశోధకులు ఎంచుకున్నారు. అయితే, ఆ కాలపరిమితిని ఎందుకు ఎంచుకున్నారనే ప్రశ్నకు గ్రోవర్ కోపెక్ స్పందించారు. ప్రభుత్వాలు ప్రస్తుతం అమలు చేస్తున్న ప్రణాళికలకు ఈ గణాంకాలు నేరుగా ఉపయోగపడాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వనరులను కేటాయించడానికి, ముందస్తు చర్యలు తీసుకుని ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రస్తుత వాస్తవ పరిస్థితులతో కూడిన సమాచారం అత్యంత అవసరమని చెప్పారు. 30 సంవత్సరాల కాలాన్ని బేస్‌లైన్‌గా తీసుకోవడం అంతర్జాతీయంగా ప్రామాణికమని, అందుకే తాజా మూడు దశాబ్దాల కాలాన్ని పరిగణలోకి తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ అధ్యయనం ముందస్తు హెచ్చరిక లాంటిదని నేచురల్ రిసోర్సెస్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రతినిధి అభియాంత్ తివారీ కొనియాడారు. అయితే, ఇది అంచనా మాత్రమేనని, దీని పూర్తి విధివిధానాలు, విస్తృతమైన సమీక్షను పూర్తి చేసుకోవాల్సి ఉందని తెలిపారు. అయినప్పటికీ, దేశంలో ఇప్పటికే అమలులో ఉన్న 'హీట్ యాక్షన్ ప్లాన్స్' అనుభవం ద్వారా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా సన్నద్ధమవ్వడానికి ఇది ఒక గొప్ప అవకాశమన్నారు. దక్షిణాసియా ప్రాంతం ఈ ఉష్ణోగ్రతల తీవ్రతను అత్యధికంగా ఎదుర్కొనే ప్రమాదముందని ఎయిమ్స్ వైద్య నిపుణులు డాక్టర్ హర్షల్ రమేశ్ సాల్వ్ హెచ్చరించారు. వేడిమి వల్ల కలిగే అనారోగ్యాలు, మరణాల గురించి మనకు ఇప్పటికే స్పష్టమైన అవగాహన ఉందని, ఈ నివేదిక దానిని మరింత బలోపేతం చేసిందన్నారు. ఈ ముప్పు నుంచి బయటపడాలంటే కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా, డేటా ఆధారిత విధాన రూపకల్పన అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. జాతీయ, స్థానిక స్థాయిలలో బలమైన మార్పిడి వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తున్నారు. వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు, గర్భిణీలు, చిన్నారులు, బహిరంగ ప్రదేశాలలో పనిచేసే శ్రామికులు, కూలీలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వాలు ఇప్పటి నుంచే సమన్వయంతో కూడిన 'ఈక్విటీ-డ్రివెన్' విధానాలను అమలు చేస్తే భవిష్యత్తులో వచ్చే సూపర్ ఎల్ నినో నుంచి వేలాది ప్రాణాలను ప్రాణాలను కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఎల్‌నినోతో ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల ప్రమాదం పెరగవచ్చు. ఎల్‌నినోతో తీవ్రమైన వేడి, కరువు, వరదలు వంటి వాతావరణ ప్రమాదాల అవకాశాలు పెరగవచ్చని హెచ్చరించింది. అందువల్ల ముఖ్యంగా వేసవి కాలంలో వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో ఉన్నవారు వేడి ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. స్థానిక వాతావరణ శాఖలు జారీ చేసే హెచ్చరికలను పాటించడం అవసరం. రానున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షపు నీటి సంరక్షణ, సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, అవసరానికి అనుగుణంగా పంటల ఎంపిక వంటి చర్యలు ఉపయోగపడతాయి. రైతులు స్థానిక వ్యవసాయ, వాతావరణ శాఖల సూచనలను అనుసరించి పంటల ప్రణాళిక చేసుకోవాలి. పంట బీమా, నీటి నిర్వహణ, కరువు లేదా అధిక వర్షాలకు తట్టుకునే పంటల ఎంపిక వంటి అంశాలపై ముందస్తు ప్రణాళిక అవసరం.ప్రస్తుతం ఎల్‌నినో బలపడుతున్న నేపథ్యంలో.. దాని ప్రభావం 2027 ప్రారంభం వరకు కొనసాగే అవకాశం ఉందని ఔమీ అంచనా వేస్తోంది. అయితే ఎల్‌నినో కొనసాగుతుందని చెప్పడం, భారత్‌లో ప్రతి ప్రాంతంలో నిర్దిష్టమైన వాతావరణ విపత్తు సంభవిస్తుందని చెప్పడం ఒకటి కాదు. స్థానిక ప్రభావాలను అంచనా వేయడానికి జాతీయ, ప్రాంతీయ వాతావరణ సంస్థల తాజా సూచనలను పరిశీలించడం అవసరం.ప్రజలు, రైతులు, ప్రభుత్వ శాఖలు ముందస్తు హెచ్చరికలను గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటే ఎల్‌నినోతో వచ్చే వాతావరణ ప్రమాదాలను ఎదుర్కొనే సన్నద్ధతను పెంచుకోవచ్చు. స్థానిక వాతావరణ పరిస్థితులకు సంబంధించి భారత వాతావరణ శాఖ జారీ చేసే అధికారిక సమాచారం, హెచ్చరికలను అనుసరించడం అత్యంత కీలకం కానుంది.

సీఈసీ రాజీనామాకు పెరుగుతున్న డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

పాక్షికంగా చేసే దిద్దుబాటు చర్యల వల్ల లక్షలాది మంది ఓటర్ల హక్కులను కాలరాస్తున్నారని ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ విమర్శించారు. ఓటర్ల తొలగింపుపై ఈసీ అనుసరిస్తున్న విధానాలు పౌరుల ప్రజాస్వామ్య హక్కులకు విఘాతం కలిగిస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘం ప్రతిపాదించిన చర్యలు- సర్ ప్రక్రియలో సమస్యలు ఉన్నాయనే విషయాన్ని పరోక్షంగా అంగీకరించినట్లేనని ఆయన అన్నారు. కొద్ది మంది ఓటర్లకు ఉపశమనం కలిగించేలా తీసుకుంటున్న చర్యలు- భారీ స్థాయిలో జరిగిన ఓటర్ల తొలగింపును సరిచేయలేవని వ్యాఖ్యానించారు.ఎన్నికల కమిషన్ జారీ చేసిన క్లారిఫికేషన్‌ను తోసిపుచ్చుతూ జైరాం రమేశ్ పలు అంశాల్ని లేవనెత్తారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ముప్పులో ఉన్న 5.43 కోట్ల మంది ఓటర్ల ఇళ్లకు బూత్ లెవెల్ అధికారులు వెళ్తారని ఎన్నికల సంఘం చెప్పడం విడ్డూరంగా ఉందని, మొదటి దశలోనే నిబంధనలు సరిగ్గా అమలు కాలేదని, అప్పుడే సరిగా జరగని ఇళ్ల సర్వేను మళ్లీ చేస్తామనడంలో అర్థమే లేదని విమర్శించారు. ఇదే సమయంలో అర్హులైన ఓటర్లను అక్రమంగా తొలగించడానికి సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించారని ఆరోపించారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తీసుకున్న నిర్ణయాల్ని ద్వారా మార్చి, అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించారని అంటున్నారు. ఓటర్ల జాబితా తయారీలో ఏఐ వినియోగంపై కూడా కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో సర్ ప్రక్రియ సమయంలో కొందరు ఓటర్లకు వచ్చిన నోటీసులు సిస్టమ్ జనరేటెడ్ అని ఢిల్లీ సీఈఓ వివరణ ఇచ్చారని రమేశ్ పేర్కొన్నారు. బంగాల్‌లోనూ ఏఐ వినియోగంపై మాట్లాడారని చెప్పిన ఆయన, ఇదే సమయంలో ఈసీ మాత్రం సర్ ప్రక్రియలో ఏఐ వినియోగించట్లేదని చెప్పిందని గుర్తుచేశారు. ఈ రెండు వాదనల మధ్య ఈసీ నుంచి స్పష్టత రావాల్సి ఉందన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సీఈసీ దేశంలో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు చేశారు. కేరళంకు చెందిన ఓ ప్రముఖ మలయాళ వార్తా ఛానెల్ ప్రసారం చేసిన కథనాన్ని ఉటంకిస్తూ ఎక్స్ వేదికగా రాహుల్ ఆ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ కేరళ యూనిట్ కూడా ఈ ఉదంతంపై తీవ్రంగా స్పందిస్తూ ఎన్నికల కమిషనర్ స్థాయిలో ఉన్న వ్యక్తి గతంలో రాజకీయ రిక్రూట్‌మెంట్‌లకు ఎలా పాల్పడతారని ప్రశ్నించింది.తన రిటైర్మెంట్ సమయంలో జరిగిన ఓ విషయాన్ని కేరళ మాజీ చీఫ్ సెక్రటరీ జైజీ థామ్సన్ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. రిటైర్మెంట్ సమయంలో అప్పట్లో ఐఏఎస్ అధికారిగా ఉన్న జ్ఞానేశ్ కుమార్ తనను కలిసి బీజేపీ తరఫున పోటీ చేస్తే మంత్రి కావొచ్చని చెప్పినట్లు థామ్సన్ పేర్కొన్నారు. 2016లో ఢిల్లీకి వెళ్తున్న విమానంలో ఈ సంభాషణ జరిగినట్లు థామ్సన్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూను మలయాళ వార్తా ఛానెల్ ప్రసారం చేసింది.'రిటైర్మెంట్ తర్వాత భవిష్యత్తు ప్రణాళికలు ఏంటని జ్ఞానేశ్ కుమార్ నన్ను అడిగారు. నేను పిల్లల భవిష్యత్తు కోసం ఒక కార్యక్రమం ప్రారంభిస్తానని చెప్పాను' అని థామ్సన్ గుర్తు చేసుకున్నారు. అప్పుడు జ్ఞానేశ్ కుమార్ స్పందిస్తూ, 2019 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసి, గెలిచి మంత్రి కావడమే ఉత్తమమని సలహా ఇచ్చారని ఆయన ఇంటర్వ్యూలో చెప్పారు. అయితే, తానకు ఎన్నికలపై ఎలాంటి ఆసక్తి లేదని చెప్పినట్లు థామ్సన్ స్పష్టం చేశారు. ఆ సమయంలో జ్ఞానేశ్ కుమార్ సర్వీస్‌లో ఉన్నారని థామ్సన్ పేర్కొన్నారు. ప్రభుత్వోద్యోగంలో రాజకీయ జోక్యానికి కూడా ఒక హద్దు ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.ఇదిలా ఉండగా, ఈసీ వ్యవహారంలో కాంగ్రెస్ స్పందించింది. ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలు బయటపడటంతో ఈసీ 'డ్యామేజ్ కంట్రోల్' ధోరణిలో ఉందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఓటర్ల జాబితా నుంచి కోట్లాది మంది పేర్లను తొలగించేందుకు కారణమైన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. ఈ వివాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, లేదంటే చట్టపరమైన ప్రాసిక్యూషన్‌ను ఎదుర్కోవాలని కాంగ్రెస్ స్పష్టం చేసింది.మీడియాలో వచ్చిన కథనాలపై ఈసీ స్పందించిన విషయం తెలిసిందే. ఎస్ఐఆర్ ఆదేశాలు ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఆమోదంతోనే జరిగాయని, ఫారం-6 లో మార్పులను సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని ఆ ప్రకటనలో ఈసీ పేర్కొంది. కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి క్యాబినెట్ కార్యదర్శికి రాసిన లేఖలు విధానపరమైన అంశాలపై కాదని, డిప్యూటేషన్ అధికారి పనితీరు గురించేనని చెప్పింది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ సంచలన డిమాండ్లు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే అరెస్టు చేయాలని, ప్రధాని నరేంద్ర మోదీ విజయం సాధించిన వారణాసి లోక్‌సభ స్థానంలో ఎన్నికను రద్దు చేసి, తాజాగా పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆగ్రాలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జ్ఞానేశ్ కుమార్‌ను 'అవినీతిపరుడు, నిజాయితీ లేని వ్యక్తి' అని అభివర్ణించిన అజయ్ రాయ్, బీజేపీకి అనుకూలంగా ఆయన మోసపూరిత విజయాన్ని అందించారని తీవ్ర ఆరోపణలు చేశారు. "రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలను రిగ్గింగ్ చేసి ప్రధాని మోదీ గెలుపును ఖరారు చేశారు. ఆయన ఇప్పటికీ బీజేపీకి, ప్రధాని మోదీకి సహాయం చేస్తూనే ఉన్నారు" అని రాయ్ విమర్శించారు.

కేవలం వారణాసిలోనే కాకుండా జ్ఞానేశ్ కుమార్ హయాంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలను కూడా రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి మోదీపై పోటీ చేసిన అజయ్ రాయ్, 1.52 లక్షల ఓట్ల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి ఇటీవల వెలువడిన నివేదికల నేపథ్యంలో అజయ్ రాయ్ ఈ డిమాండ్లను తెరపైకి తెచ్చారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా తీసుకున్న నిర్ణయాలపై ఇతర ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారని వార్తలు వచ్చాయి. ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పు, తొలగింపు, ఫారం 6లో మార్పులు, ఓటర్ల డేటా కేంద్రీకరణ వంటి అంశాలపై వారు ఆందోళన తెలిపినట్లు సమాచారం. అయితే, ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందిస్తూ, సంస్థాగత చర్చల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడం సాధారణమేనని, తాము జారీ చేసే ఆదేశాలకు పూర్తి చట్టబద్ధత ఉంటుందని, నిబంధనల ప్రకారమే నడుచుకుంటామని స్పష్టం చేసింది. మరోవైపు, ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ప్రధాని నామినేట్ చేసిన కేంద్ర మంత్రిని చేర్చిన 2023 నాటి చట్టాన్ని కాంగ్రెస్ సహా పలు విపక్షాలు మొదటి నుంచి విమర్శిస్తున్నాయి. అజయ్ రాయ్ తాజా డిమాండ్లతో ఎన్నికల సంఘం పనితీరుపై నెలకొన్న రాజకీయ వివాదం మరింత ముదిరినట్లయింది.

యూఎల్‌సీ దరఖాస్తులను
క్రమబద్ధీకరిస్తాం

మొదటిపేజీ తరువాయి..

మంత్రి వివరించారు. ఇప్పటికే 22-ఏ నిషేధిత భూముల కింద ఉన్న భూసమస్యలపై 3 కీలకమైన నిర్ణయాలు తీసుకున్నామని, జీవో 118, 76లకు అనుగుణంగా ఇప్పటికే ఉత్తర్వులు కూడా జారీ చేశామన్నారు. 22-ఏ జాబితాలో ఉన్నప్పటికీ, సరైన అనుమతులు కలిగి ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం అనుమతించిందని స్పష్టం చేశారు. మిగిలిన అన్ని రకాల భూ వివాదాలకు కూడా ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ఆక్రమణ, నిర్మాణం: యూఎల్‌సీ మిగులు భూములలో నివాస గృహాలు, కాంపౌండ్ వాల్స్ లేదా శాశ్వత నిర్మాణాలు కలిగి ఉండాలి. కేవలం ఖాళీ స్థలాలకు సాధారణంగా క్రమబద్ధీకరణ అంతగా వర్తించదు.

కటాఫ్ డేట్: ప్రభుత్వం నిర్దేశించిన కట్ ఆఫ్ తేదీకి (గత నిబంధనల ప్రకారం జూన్ 2, 2020 కంటే) ముందు నుంచి ఆ భూమి ఆక్రమణలో/ వినియోగంలో ఉన్నట్లు రుజువు ఉండాలి. ఆక్షేపణ లేని భూములు: చెరువులు, నాలాలు, రోడ్ల మార్గాలు, మాస్టర్ ప్లాన్ గ్రీన్ బెల్ట్ జోన్లు లేదా కోర్టు వివాదాల్లో లేని ఖాజ భూములను క్రమబద్ధీకరిస్తారు. ప్రభుత్వం ఆన్‌లైన్ దరఖాస్తుల విండోను తెరిచినప్పుడు, మీసేవ) కేంద్రాల ద్వారా లేదా అధికారిక రెవెన్యూ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలి. నిర్ణీత రిజిస్ట్రేషన్ ఫార్మ్‌లతో పాటు అవసరమైన అన్ని ప్రూఫ్ డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయాలి. ఆ తరువాత తహశీల్దార్, ఆర్డీఓ నేతృత్వంలోని ప్రత్యేక రెవెన్యూ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్లాట్ కొలతలు, కట్ ఆఫ్ డేట్ నాటి ఆధారాలను వెరిఫై చేస్తాయి. అర్హత నిర్ధారణ అయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి నిర్ణీత చలాన్ చెల్లిస్తే, రెవెన్యూ శాఖ వివాదరహితంగా కన్వేయన్స్ డీడ్ / రిజిస్ట్రేషన్ పట్టా మంజూరు చేస్తుంది.



బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయం తరువాత సమ్మెపై తదుపరి కార్యాచరణ ఉంటుందని బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్స్ స్పష్టంచేశాయి. దాంతో సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజులపాటు జరగాల్సిన బ్యాంకు ఉద్యోగుల సమ్మె వాయిదా వేసుకోవడంతో సేవలు యథాతథంగా కొనసాగనున్నాయి. కోట్లాది మంది బ్యాంక్ కస్టమర్లు 3 రోజుల సేవల అంతరాయాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్న సమయంలో గుడ్ న్యూస్ వచ్చింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (తో జరిగిన చర్చల అనంతరం యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(తమ దేశవ్యాప్త సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసింది. విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఆదివారం రాత్రి ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌తో బ్యాంక్ యూనియన్ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ చర్చల అనంతరం ఇరువర్గాలు కొన్ని కీలక నిర్ణయాలకు అంగీకరించాయి. అన్ని శనివారాలను బ్యాంక్ సెలవులుగా ప్రకటించే (5 రోజుల వర్కింగ్) అంశాన్ని పరిశీలించేందుకు లతో కూడిన ఒక సంయుక్త కమిటీని తక్షణమే ఏర్పాటుకు అంగీకరించాయి. ఈ కమిటీ అన్ని అవకాశాలను అధ్యయనం చేసి, భాగస్వాములందరితో మాట్లాడి.. ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిష్కారాన్ని కనుగొనడానికి ప్రయత్నిస్తుంది.

మేడారం మినీ జాతర తేదీల ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

మేడారం మినీ జాతర తేదీలను నిర్ణయించి అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు 4 రోజులపాటు జరగనున్న మినీ జాతర ఏర్పాట్లు, నిర్వహణ వివరాలను తెలియజేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు లేఖ ద్వారా సమాచారాన్ని అందించారు.ఈ 4 రోజుల పాటు మేడారంలో వనదేవతలైన సమ్మక్క-సారలమ్మల ఉత్సవాలు, వైదిక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. జాతరకు తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు పూజారుల సంఘం ప్రతినిధులు, వడ్డెరలు ఈ వివరాలను లేఖపై సంతకాలు చేసి ప్రభుత్వానికి పంపించారు. దాంతో మేడారం మినీ జాతర షెడ్యూల్ ఖరారు చేసినట్లు అయింది.

41 కొత్త బార్లకు గ్రీన్ సిగ్నల్..

మొదటిపేజీ తరువాయి..

సెప్టెంబర్ 28వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. దరఖాస్తులకు చివరి తేదీని అక్టోబర్ 12వ తేదీగా ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. ప్రభుత్వ పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. క్యూర్, తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో కొత్త ప్రాంతాల ఏర్పాటు, మున్సిపాలిటీల విస్తరణ, గ్రామాల విలీనం తదితర కారణాలతో పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త 2బీ బార్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ఎక్సైజ్ శాఖ తెలిపింది. కొత్తగా నోటిఫై చేసిన 41 బార్లలో అత్యధికంగా 14 బార్లు హైదరాబాద్ కోర్ అర్బన్ ప్రాంతంలో ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పరిధిలోని ఈ బార్లకు సంబంధించిన దరఖాస్తులను అబ్కారీ భవన్‌లోని కమిషనర్ కార్యాలయంతో పాటు సంబంధిత డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో సమర్పించవచ్చు. మిగిలిన ప్రాంతాల్లోని దరఖాస్తులను ఆయా ఉమ్మడి జిల్లాల డిప్యూటీ కమిషనర్ కార్యాలయాలు, కమిషనర్ కార్యాలయం, సంబంధిత డీపీఈఓ కార్యాలయాల్లో సమర్పించే అవకాశం కల్పించారు. హైదరాబాద్ పరిధిలో 14 బార్లు ఉండగా.. ముదుచింతలపల్లి, ఎల్లంపేట, మొయినాబాద్, గుమ్మడిదల ప్రాంతాల్లో రెండేసి బార్లకు నోటిఫికేషన్ ఇచ్చారు. అలియాబాద్, చేవెళ్ల, కొడంగల్, పరిగి, గడ్డపోతారం, కోహిర్, బోధన్, బిచ్కుంద, నర్సంపేట, స్టేషన్ ఘన్‌పూర్, కేసముద్రం, ములుగు వంటి ప్రాంతాల్లో ఒక్కో బార్‌కు దరఖాస్తులు ఆహ్వానించారు. అలాగే ఉమ్మడి జిల్లాల పరిధిలోని అశ్వారావుపేట, కల్లూరు, మహబూబ్‌నగర్, మక్తల్, దేవరకద్ర వంటి ప్రాంతాల్లోనూ కొత్త బార్ లైసెన్సులకు అవకాశం కల్పించారు. కొత్త బార్‌లకు చెల్లించాల్సిన వార్షిక ఎక్సైజ్ ఫీజు ప్రాంతాన్ని బట్టి మారుతుంది. టీసీయూఆర్ పరిధిలోని బార్లకు ఏటా రూ.44 లక్షలు ఎక్సైజ్ ఫీజుగా నిర్ణయించారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని బార్‌కు రూ.42 లక్షలు, మిగిలిన నోటిఫై చేసిన బార్లకు రూ.30 లక్షలు వార్షిక ఎక్సైజ్ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందని ఎక్సైజ్ శాఖ పేర్కొంది. దరఖాస్తుదారులు లైసెన్స్ అర్హతలు, షరతులు, దరఖాస్తు విధానం, ప్రాంతాల వారీగా పూర్తి వివరాలను తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చని సంబంధిత అధికారులు వెల్లడించారు. దరఖాస్తు గడువు అక్టోబర్ 12వ తేదీతో ముగియనున్నందున.. నిబంధనలను పరిశీలించిన తర్వాత నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ట్రస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం

సారంగాపూర్, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి: మండలంలో ట్రస్మా ఆధ్వర్యంలో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని

నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బైరి మహేందర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం వల్ల ఇతర ఉపాధ్యాయుల్లోనూ మరింత ఉత్సాహం, స్ఫూర్తి కలుగుతాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఉపాధ్యాయులను మరింత ప్రోత్సహించి, విద్యాబోధనలో నూతన ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్మా అధ్యక్షులు వెంకటేశ్వరరావు, నిర్మల్ పట్టణ ట్రస్మా అధ్యక్షులు చంద్రగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మనాభం గౌడ్, మండల అధ్యక్షులు గంగాధర్, రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌తో పాటు వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

సర్పంచ్ వెంకటేష్‌గౌడ్

బాసర సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తీగల వెంకటేష్‌గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఓని స్వామి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ.. పద్మశాలి ముద్దుబిడ్డగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ తొలి ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి బాటలు వేశారని తెలిపారు. తెలంగాణ కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన బాపూజీ, పదవుల కంటే తెలంగాణ ప్రజలే ముఖ్యమని చాటిచెప్పారని పేర్కొన్నారు. 98

ఏళ్ల వయసులోనూ చలిని లెక్కచేయకుండా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ కోసం దీక్ష చేపట్టిన ఆయన ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. బాపూజీ పద్మశాలి కుటుంబంలో జన్మించడం ఆ సామాజిక వర్గం చేసుకున్న అదృష్టమని అన్నారు.
కార్యక్రమంలో ఉపసర్పంచ్ షేక్ సయ్యద్ అలీ, వార్డు సభ్యుడు జువ్వల రాజు, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కొక్కుల గంగాధర్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గెంటిల శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి ఎమ్మెవార్ విజయ్, కోశాధికారులు మేకల అశోక్, అంకం రమేష్, అల్లె గంగాధర్, అంకం రాకేష్, ఓన్నాజి మహేష్, మేకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాధనకు, సామాజిక న్యాయానికి లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువలేనివి

ఖానాపూర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాన్ని ధారపోసిన పద్మశాలి ధీరుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని తిమ్మాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న అన్నారు. ఆదివారం తిమ్మాపూర్ పద్మశాలి సంఘ భవనంలో నిర్వహించిన కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుక ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు అని కొనియాడారు.
స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా బాపూజీ అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యంగా చేనేత కార్మికులు, పద్మశాలి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఆకాంక్షకు బాపూజీ తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.
“కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం. ఆయన చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి” అని అడ్డగట్ల రాజన్న అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రాం చిన్న భీమన్న, బింగి అనిల్, నడిమెట్ల రమేష్, అంకం రాజేందర్, బొప్పరపు శ్రీనివాస్, వడ్లకొండ రాజన్న, వెన్నం అంజయ్య, కుందారపు రాజేష్, ఉషాకోల సుధాకర్, బండారి భీమన్న, షెట్పెల్లి దత్తాద్రి, రాజమొగిలి, అంకం మహేందర్, వాల్గొట్ కిషన్, బొప్పరపు రాజేశ్వర్, అంకం శంకర్, జోగు రాజేష్, గజ్జరం నర్సయ్య, సభ్యులు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనోత్సవాలు

36 గంటల నిరంతర పోలీస్ బందోబస్తు

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నాయకత్వంలో విజయవంతంగా నిర్వహణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 27 ,(ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లాలో నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవాలు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, నాయకత్వంలో అత్యంత ప్రశాంతంగా, విజయవంతంగా ముగిశాయి. గణేష్ నిమజ్జనోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీతో పాటు పోలీస్

ఉన్నతాధికారులు, ఇతర పోలీస్ అధికారులు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సుమారు 36 గంటల పాటు నిరంతరంగా విధుల్లో ఉండి, శాంతిభద్రతలను పటిష్టంగా పర్యవేక్షించారు.
నిమజ్జన శోభాయాత్రలు జరిగే మార్గాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ ప్రాంతాల పర్యవేక్షణ, విగ్రహాల నిమజ్జన ప్రక్రియ, శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ఎక్కడా చిన్న అవాంఛనీయ ఘటనకు కూడా తావులేకుండా నిమజ్జనోత్సవాలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా పూర్తి కావడానికి సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. 36 గంటల పాటు నిర్విరామంగా విధులు నిర్వహించి గణేష్ నిమజ్జనోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కలెక్టరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 27 ,(ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు

అధికారులు, సంఘాల నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు. ఈ జయంతి వేడుకల్లో భాగంగా పలువురు సంఘాల నాయకులు మాట్లాడుతు, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. భవిష్యత్తు తరాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి గొప్ప వ్యక్తుల చరిత్రను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా కొండా లక్ష్మణ్ బాపూజీ తమ సేవలను అందించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

పద్మశాలి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

జన్నారం,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి): జన్నారం మండల పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చేటిపెల్లి గంగయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భక్త

మార్కండేయ శివాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

పద్మశాలి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఇటివల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మరియు విదేశీ విద్య విధానం అధ్యయనం చేయడానికి వియత్నాం దేశానికి ఎంపికైన అక్క పెల్లి కూడా ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు అంకం కరుణ మరియు నిర్మల్ జిల్లాలో ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డ్ అందుకున్న టి.జి.ఆర్.జె.సి నచ్చన్ ఎల్లాపూర్ ప్రిన్సిపల్ చెటిపెల్లి శకుంతల లను మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గంగయ్య మాట్లాడుతూ తెలంగాణ పోరాట చరిత్రలో ఆద్యాంతం ప్రజల గొంతుకై నిలిచిన నిస్వార్థ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. అలాగే పద్మశాలి కులానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయురాల్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడమే కాకుండా అక్కపెల్లి గూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అంకం కరుణ విదేశీ విద్య అధ్యయనం కోసం వియత్నాం కు ఎంపికవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, చెటుపల్లి సత్యం,పోతు సతన్న , అయ్యోరు వీరయ్య,సాంబారి అంజన్న ,వాసాల శ్రీనివాస్ , లసెట్టి రాజన్న ,వాసాల రాజేశం, చెటుపల్లి లచ్చన్న, ధోమల భాస్కర్,సాట్ల తిరుపతి, వాసాల మహేష్ , అంకం మహేష్, చెటుపల్లి రవి,చెటుపల్లి రాజమౌళి, పోతు తిరుపతి, పెరుగు శంకరయ్య, రాజలింగు, అనుమండ్ల శ్రీనివాస్ , బైరి లక్ష్మీ నారాయణ, ఇందూరి శ్రీనివాస్, వామన్ కుమార్, అరుణ్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని షాదీఖానా

మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మంచిర్యాల నియోజకవర్గంలోని ముస్లిం మహిళలకు 375 కుట్టు మిషన్లను మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహకారం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతుందని తెలిపారు. కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకుని మహిళలు ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. అనంతరం సురేఖ ప్రేమ్ సాగర్ రావును మైనారిటీ జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ ఖలీద్తో పాటు ముస్లిం మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి–నర్సయ్య, మంచిర్యాల జిల్లా ఆర్టీఏ సభ్యులు అంకతి శ్రీనివాస్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు పూదరి తిరుపతి, మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మైనారిటీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

- సహకరించిన ప్రజలు మండప నిర్వాహకులు
- జిల్లా ఎస్పీ ఆదేశాలను పాటించి సక్సెస్ అయ్యాం
- ఖానాపూర్ సీఐ కటకం సత్యనారాయణ వెల్లడి

ఖానాపూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి) : ఇటీవల జరిగిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా నిమజ్జనాలు 3వ రోజు నుంచి 11వ రోజు వరకు శాంతియుతంగా కొనసాగడంతో పాటు చివరి రోజైన శుక్రవారం రాత్రి 8 గంటల నుండి మొదటి గణపతి శ్రీరామ్ నగర్ నుండి శోభాయాత్ర ప్రారంభించబడి మరుసటి రోజు శనివారం మధ్యాహ్నం 12 గంటల వరకు గోదావరి ప్రాంతాలలో నిమజ్జనం గణేష్ విగ్రహాలను నిర్వహించిన తీరు పట్ల ఖానాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కటకం సత్యనారాయణ సహకరించిన ప్రజలకు

గ్రామ పెద్దలను మండపాల నిర్వాహకులను ప్రశంసించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు సక్సెస్ అయ్యామని సందర్భంగా "ప్రజా జ్యోతి"తో అన్నారు నిర్మల్ జిల్లాలోనే బైంసా, నిర్మల్, ఖానాపూర్ సున్నిత ప్రాంతాలుగా నిమజ్జనంలో అటంకాలు కలుగుతాయి అన్న అనుమానాన్ని పటాపంచలు చేసి నిమజ్జనానికి సహకరించిన హిందూ ఉత్సవ సమితి తో పాటు గ్రామ పెద్దలు పాత్రికేయులు పార్టీల కతీతంగా నాయకులు విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, ముస్లిం మైనార్టీ ప్రజలు ప్రభుత్వ అధికారులు మున్సిపల్ శాఖ సహకరించడంతోపాటు శోభాయాత్ర రోజు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే సంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం గమనార్హం అని సిఐ సత్యనారాయణ అన్నారు శాంతియుతంగా నిమజ్జనం సాగేందుకు సహకరించిన పోలీస్ సిబ్బందిని అభినందించారు
అనేక గంటల పాటు నిరీక్షించి వృత్తి ధర్మాన్ని కాపాడిన పోలీస్ శాఖ సిబ్బందిని ఈ సందర్భంగా ప్రశంసించారు జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్లోని సబ్ ఇన్స్పెక్టర్లు తదితర పోలీసులు మహిళా పోలీసులు సైతం విధిని సక్రమంగా నిర్వహించి ఖానాపూర్ ప్రశాంతమని చాటి చెప్పడం పట్ల సిఐ సత్యనారాయణ సంతోషం వ్యక్తం చేశారు.

రైతు సంక్షేమ సంఘం మురిమడుగు గ్రామ నూతన కమిటీ ఎన్నిక

జన్నారం,సెప్టెంబర్27(ప్రజాజ్యోతి) జన్నారం మండలంలోని మురిమడుగు రైతు సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కొండ గొర్ల కాంతయ్య, ఉపాధ్యక్షులుగా మెంగని వెంకటేష్ ,జాడి రాజేశ్వర్, ప్రధాన

కార్యదర్శిగా గద్దల పవన్ కుమార్, కోశాధికారిగా శాఖపురం శంకర్ ,కార్యవర్గ సభ్యులుగా అడాయి మాణిక్ రావు,గుండారపు మహేష్, ఎనగందుల పోశం, అమరకొండ రాయలింగు, సిరికొండ చిన్నాన్న,జెగ్గిశెట్టి రవి కిరణ్, రత్నం నరసింహులు, కుంబాల రాయమల్లు, ముప్పిడి మోసే, అజ్మీర రవీందర్ నాయక్, పూసం సోనేరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని,ప్రభుత్వం నుండి రైతులకు అందవల్సిన రాయితీలు,రుణాలు సకాలంలో వచ్చేలా కృషి చేస్తామని అన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

మంచిర్యాల, 27,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి): తెలంగాణ జాతిపిత శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఆదివారం మంచిర్యాల ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ

అధికారి శ్రీ మోతిరామ్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేందుకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను ఎప్పటికీ మరువకూడదన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో ఆయన చురుకుగా పాల్గొని అందించిన ఉద్యమ స్ఫూర్తిని తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు.
కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మంచిర్యాల బైపాస్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని గడియారం శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షులు శ్రీమతి కేజీయా రాణి, సత్యనారాయణ, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యువ టూరిజం క్లబ్ పోటీల్లో జాగృతి విద్యార్థి సత్తా.. రాష్ట్రస్థాయి పురస్కారం

షార్ట్ వీడియో కేటగిరీలో రాష్ట్రస్థాయి అవార్డు

వనపర్తి, సెప్టెంబరు 27 (ప్రజాజ్యోతి): ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 'యువ టూరిజం క్లబ్' పోటీల్లో వనపర్తి జాగృతి జూనియర్ కళాశాల విద్యార్థి వడ్ల విజయ్ రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నారు. షార్ట్ వీడియో కేటగిరీలో ప్రతిభ కనబరిచిన ఆయనకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు. 2024–26 ఇంటర్మీడియట్ బ్యాచ్‌కు చెందిన విజయ్ సాధించిన ఈ ఘనతపై కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. అధ్యాపకుల ప్రోత్సాహం, మార్గదర్శకత్వమే తన విజయానికి కారణమని విజయ్ తెలిపారు.

జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మల్దకల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

మల్దకల్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): వరల్డ్ టూరిజం ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని సి.ఎస్.ఐ.ఆర్–ఎన్‌జీఆర్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు జాతీయస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రభుత్వ జూనియర్ కళాశాల,మల్దకల్ విద్యార్థులు

సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు భూకంపాలు,సునామీలు ఎలా సంభవిస్తాయి,వాటిని ముందుగానే ఎలా గుర్తించవచ్చు,భూగర్భ జలాలను గుర్తించే విధానాలు,భూమి అంతర్భాగంలోని వివిధ పొరల అధ్యయనం,లోహాలు,గ్యాస్ నిక్షేపాలను గుర్తించే పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించారు.పలు శాస్త్రీయ అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి అవగాహన పొందారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంపొందడంతో పాటు,భూకంపాలు,సునామీలు,భూగర్భ జలాలు,భూమి అంతర్భాగంలోని పొరలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత రెడ్డి తెలిపారు.విద్యార్థులతో పాటు అధ్యాపకులు రామాంజనేయులు గౌడ్,శ్రీకాంత్,సుధాకర్,అధ్యాపకేతర సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంధుల దివ్యాంగుల బాలసధన్ ఆశ్రమ పాఠశాలలలో సేవా కార్యక్రమం ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి

ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 27: జోగులాంబ గద్వాల జిల్లాలో ఆదివారం మాల పున్నమి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలో ని అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. అలంపూర్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎర్రవల్లి మండల కేంద్రము గ్రామ మాజీ సర్పంచ్ జోగుల రవి చిన్నారుల సమక్షంలో పాఠశాలను నిర్వహిస్తున్న రంగన్న కి పొట్టేలును బహుకరించారు.జోగుల రవి మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం స్నేహితులు,కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకో

వడంతో పేదలు,వృద్ధాశ్రమాలు, అంధుల ఆశ్రమ పాఠశాలల్లోని చిన్నారులతో కూడా ఆనందాన్ని పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.మన ఆనందం కోసం చేసే ఖర్చుల్లో కొంత భాగాన్ని నిరుపేదలు,అవసరమైన వారికి వినియోగిస్తే వారికి నేనున్నాను అనే భరోసా కలుగుతుందని అన్నారు.ఈ నడిగడ్డ ప్రాంతంలో మాల పున్నమి చాలా ఘనంగా నిర్వహించుకుంటారు. చిన్నారులతో కూడా మాల పున్నమి జరుపుకోవాలని ఉద్దేశంతో అంధుల ఆశ్రమ పాఠశాలలోని చిన్నారులందరూ పుష్టిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జోగుల రవి తెలిపారు.ఈ మంచి ఆలోచనను తనకు తెలియజేసిన ప్రత్యేక అధికారి శేషన్నకి తన మిత్రబృందం అంజి, కృష్ణ,రవి,రాంప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు రంగన్న మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమం చేయాలనే ఆలోచన జోగుల రవికి కలగడం భగవంతుడి ఆశీర్వాదంగా భావిస్తున్నామని అన్నారు.జోగుల రవి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శేషన్న, అంజి,కృష్ణ,రవి, రాంప్రసాద్,అంధుల ఆశ్రమ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నీళ్లు కరెంటు లేక... రైతుల గోస

- రైతు బంధు లేదు రైతు భరోసా లేదు
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 40% పంటల నష్టం వాటిల్లింది
- కృష్ణా బేసిన్లు 248 టీఎంసీల నీళ్లు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు
- ఆంధ్ర రాష్ట్రానికి 100 టీఎంసీల నీళ్లు తరలిస్తున్న పట్టించుకోని సీఎం
- రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి
- పర్యటనలో భాగంగా కేటీఆర్ డిమాండ్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో) ఉమ్మడి జిల్లా పాలమూరులో సకాలంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు కరెంటు ఇవ్వలేక పోవడంతో మొక్కజొన్న పత్తి పంట నలభై శాతం నష్టం వాటిలిందని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, తండ్రి లక్ష్మారెడ్డి దశదినకర్మలో భాగంగా సింగోటం గ్రామం వ్యవసాయ క్షేత్రంలో లక్ష్మారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం తిరుగు ప్రయాణంలో నాగర్ కర్నూల్ మండలం దేశి ఇటిక్యాల గ్రామం వద్ద రైతులు కేటీఆర్ వద్దకు వెళ్లి, తమ పంటలకు నష్టం వాటిలిందని పంటల వద్ద సందర్శించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు, ఎండిపోయిన పంటల వద్దకు వెళ్లి, కేటీఆర్ రైతుల

సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కృష్ణ బేసిన్, 248 టీఎంసీల పుష్కలంగా నీళ్లు నిలువ ఉన్న, కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వని దుస్థితిలో ఉందని ఆయన విమర్శించారు, అయితే రైతులకు నీళ్లు వదిలితే, రైతుబంధు, రైతు భీమా, కరెంట్, పంటలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని, కావాలని ఉద్దేశపూర్వకంగానే నీళ్లు వదల లేదని కేటీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు, అదే మాదిరిగా వ్యవసాయ శాఖకు సంబంధిత ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో, ఎండిపోయిన పంటల వద్దకు వెళ్లి సర్వే చేసి నష్ట పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆయన సూచించారు. పక్క రాష్ట్రానికి 100 టీఎంసీల నీళ్లు అక్రమంగా తరలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 40% పంటలు ఎండి రైతులు పెట్టిన పెట్టుబడి రాక రైతులు గోస పడుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గోసను

పట్టించుకోని రైతులకు ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు

మంత్రి ఆదేశాలు నీరుగారిస్తున్న కాంట్రాక్టర్

బ్రిడ్జిల నిర్మాణం పనులలో నాణ్యత కరువు

బ్రిడ్జిలకు క్యూరింగ్ లేకుండా రోడ్డు పనులు ప్రారంభం

అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పరితపిస్తుంటే కాంట్రాక్టర్లు మాత్రం నాసిరకం మెటీరియల్ ఉపయోగించి బ్రిడ్జిలను నిర్మాణం చేసి విరుద్ధంగా నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణం పనులు కొనసాగిస్తూ మంత్రి ఆదేశాలు నీరుకారిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. కాట్రేపల్లి భూత్పూర్ మధ్య జరుగుతున్న బీటీ రోడ్డు, బ్రిడ్జిల నిర్మాణ పనులను పర్యవేక్షించే సంబంధిత అధికారులు చుట్టపు



చూపుగా వచ్చి పోతుండటంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు జరుగుతుండటంతో బ్రిడ్జి నిర్మాణం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా రోడ్డు సౌకర్యం లేక తాము పడుతున్న ఇబ్బందులను మంత్రి వాకిటి శ్రీహరి గుర్తించి గ్రామాల అభివృద్ధిలో భాగంగా తమ గ్రామాల మధ్య రోడ్డు సౌకర్యాన్ని సులభతరం చేసేందుకు బీటీ రోడ్డు మంజూరు చేస్తే కాంట్రాక్టర్లు మాత్రం ఏమాత్రం బాధ్యత లేకుండా బ్రిడ్జి నిర్మాణం పనులు చేస్తూ నిర్మాణం చేసిన బ్రిడ్జికి ఒక్కరోజు కూడా వాటర్ క్యూరింగ్ చేయకుండా వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం పనుల్లో భాగంగా బ్రిడ్జిపై మట్టిని వేసి పనులను ప్రారంభించడం ఏంటని ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్రిడ్జిలకు సరైన వాటర్ క్యూరింగ్ లేకపోతే ఎండ వేడికి కాంక్రీట్‌లోని తేమ వేగంగా ఆవిరైపోవడం వల్ల అంతర్గతంగా మరియు ఉపరితలంపై పగుళ్లు ఏర్పడి అతి తక్కువ కాలంలో వంతెనలు భారీ వాహనాల రాకపోకలను, వరద ఒత్తిడిని తట్టుకోలేక రోడ్డు త్వరగా పాడైపోయే అవకాశం ఉందన్నారు. ఏది ఏమైనా రోడ్డు మరియు బ్రిడ్జిల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం పనులు కొనసాగించాలన్న మంత్రి ఆదేశాలు ఆచరణకు నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు రోడ్డు బ్రిడ్జి పనులను పరివేక్షిస్తూ పనులలో కాంట్రాక్టర్ నాణ్యతను పాటించేలా సరైన సమయానికి వాటర్ క్యూరింగ్ చేస్తూ బ్రిడ్జిల నిర్మాణం పనులను కొనసాగించేలా తగు చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఒక్కరోజు కూడా వాటర్ క్యూరింగ్ లేకుండా బ్రిడ్జ్ పై మట్టి వేస్తూ రోడ్డు పనులను ప్రారంభించి కాంట్రాక్టర్ మంత్రి ఆదేశాలు,ఒప్పందాలను నీరుగార్చడం జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.
నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం కాట్రేవుపల్లి,భూత్పూర్ గ్రామాల రాకపోకలు కొనసాగించే మట్టి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా కాట్రేవుపల్లి,భూత్పూర్ గ్రామాలను కలుపుతూ గద్వాల రోడ్డుకు కనెక్టివ్ గా చేస్తూ రాకపోకలను సులభతరం చేసేందుకు రెండు గ్రామాల మధ్య గద్వాల రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ బద్దిపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి భూత్పూర్ మీదుగా కాట్రేవుపల్లి వరకు బీటీ రోడ్డుతో పాటు మూడు బ్రిడ్జిల నిర్మాణానికి మూడు కోట్ల 50 లక్షల రూపాయలను మంత్రి వాకిటి శ్రీహరి మంజూరు చేయడం జరిగింది.
అయితే ఈనెల 1న మంత్రి ఆదేశాల మేరకు డి.ఈ ఉపేందర్ రెడ్డి, ఏఈలు,మంత్రి సోదరుడు వాకిటి శేషగిరి, గ్రామ సర్పంచులతో కలిసి భూమి పూజ చేసి రోడ్డు బ్రిడ్జిల నిర్మాణం పనులను ప్రారంభించడం జరిగింది. అయితే కాట్రేవుపల్లి,భూత్పూర్ గ్రామాల మధ్య రాకపోకలను సులభతరం చేసేందుకు నిర్మాణం చేపడుతున్న రోడ్డు బ్రిడ్జిల నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కాంట్రాక్ట్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించినప్పటికీ బ్రిడ్జి నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తూ నిబంధనలకు

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

- ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు కృషికి ఫలితం
- తుమ్మిళ్ల గేట్లు ఎత్తారు.. అలంపూర్ రైతులకు సాగునీరు విడుదల
- తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల
- అలంపూర్ నియోజకవర్గ రైతులకు ఊరట

ఆలంపూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ,అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ప్రత్యేక

చొరవ తీసుకున్నారు. అలాగే రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి మరియు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తోమాట్లాడి తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగారైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో సాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు చేసిన విజ్ఞప్తి మేరకు ఆదివారం తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గేట్లను ఎత్తి సాగునీటిని విడుదల చేశారు.తుమ్మిళ్ల నుంచి సాగునీరు విడుదల కావడంతో అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని రైతుల్లో హర్షం వ్యక్త చేశారుసాగు నీటి లభ్యతతో పంటల సాగుకు ఊతం లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

చెప్పుల చప్పులకు పాలక చెవులకు వినబడే దాకా నీటి పోరు పాదయాత్ర

ఉదృతమైన చైతన్య యాత్ర.. ఉప్పొంగిన ఉద్యమ జాతర

అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27: వందలాదిగా తరలి వచ్చిన ఉమ్మడి జిల్లా జనంకిలో మీటర్ల మేర కదులుతున్న గండు చీమల దండు వలే ఆకాశ మేఘాలనంటే శబ్ద తరంగాల పాటలు, నినాదాలు. పార్టీల కతీతంగా డిండి లిఫ్ట్ రద్దు

చేసేదాకా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని,ఉమ్మడి జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమితి ప్రభుత్వం దిగి నీటి సమస్యను పరిష్కరించే వరకు ఆపేదే లేదని దశల వారి ఉద్యమం చేస్తామని హెచ్చరించింది.

సోషల్ వారియర్స్‌దే కీలక పాత్ర!

- అబద్ధాలు చెప్తే.. నిజాలతో ఉతికి ఆరేయాలే!
- ప్రతిపక్షాల ప్రచారానికి వాస్తవాలతో చెక్
- కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం
- సోషల్ వారియర్స్ దూకుడుగా పనిచేయాలన్న శివసేన రెడ్డి

వనపర్తి, సెప్టెంబరు 27 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో సోషల్ మీడియా వారియర్స్ కీలక పాత్ర పోషించాలని డీసీసీ అధ్యక్షుడు శివసేన రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారానికి వాస్తవాలు, గణాంకాలతో సమాధానం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు కేసులు, బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి శివసేన రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలను సులభమైన భాషలో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతిపక్షాలకు అన్నారు. గ్రామ, మండల, పట్టణ, జిల్లా స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచే

ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. పేదలు, రైతులు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా కార్యకర్తలపై ఉందన్నారు. ప్రస్తుతం యువతలో సోషల్ మీడియా ప్రధాన సమాచార వేదికగా మారిందని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సమాధానమిచ్చే సమయంలో కులం, మతం వంటి అంశాలకు తావివ్వకుండా అంశాల ఆధారంగా వాస్తవాలు, గణాంకాలతో స్పందించాలని చెప్పారు. అసత్య ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టడంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా కేవలం ప్రచార వేదిక మాత్రమే కాకుండా ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేసే మాధ్యమమని యాలని సూచించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, ధనలక్ష్మి , అధికార ప్రతినిధులు కోళ్ల వెంకటేష్, బి.కృష్ణ, మండలాధ్యక్షులు సుఖేందర్‌రెడ్డి, నక్క రవికిరణ్, నరహరి, రామ్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సుల్తాన్‌భాషా, వివిధ మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.99 వేలకు వినాయక లడ్డూ

పోటాపోటీగా సాగిన వేలం.. మండలంలోనే అత్యధిక ధర పలికిన లడ్డూ

పర్వతగిరి, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి)
వినాయకుడి లడ్డూకు భక్తుల నుంచి అపూర్వ స్పందన లభించింది. శ్రీ ఏకదంతాయ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన లడ్డూ వేలం పాట ఉత్సాహ భరితంగా సాగింది. భక్తులు పోటాపోటీగా వేలంలో పాల్గొనడంతో లడ్డూ ధర క్రమంగా పెరిగి చివరకు రూ.99 వేల వద్ద నిలిచింది. వేలంలో బానోతు రవి–విజయ దంపతులు రూ.99 వేల భారీ ధరకు వినాయక లడ్డూను దక్కించుకు న్నారు. దీంతో తూర్పుతండా ఏనుగల్లులో లడ్డూ వేలం ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో పాటు, పర్వతగిరి మండలంలోనే అత్యధిక ధర పలికిన లడ్డూగా నిలిచింది. భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా భావించే వినాయక లడ్డూను సొంతం చేసుకునేందుకు భక్తులు ఉత్సాహంగా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చింది. వేలం అనంతరం రవి–విజయ దంపతులకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. కమిటీ అధ్యక్షుడు బాదావత్ వినోద్ కుమార్, ట్రెజరర్ బానోత్ సచిన్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించగా, సభ్యులు రమేష్, తరుణ్, వెంకటేష్, ప్రవీణ్, గుణశేఖర్, రాకేష్‌తో పాటు గ్రామ సర్పంచ్ బానోత్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు. వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని భక్తి కార్యక్రమాలు, కమిటీ ఆధ్వర్యంలోని సామాజిక కార్యక్రమాల నిర్వహణకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన భక్తులు, దాతలకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మళ్లీ కలిసిన బాల్యం.. మురిసిన స్నేహం!

భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :
మండలంలోని వంగరలో 1987–88 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత ఒకేచోట కలుసుకున్న స్నేహితులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

పాఠశాల రోజుల్లో చేసిన అల్లరి, ఆటలు, తరగతి గదిలో సరదా సంఘటనలు, ఉపాధ్యాయులతో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. ఇన్నేళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. జీవితంలో ఎక్కడెక్కడో స్థిరపడినా తమ మధ్య స్నేహబంధం మాత్రం చెక్కుచెదరలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్దార్ పటేల్, నలిన్, బాబు, బల్లు రమేష్, గడిపే రాజు రమేష్, మంచాల వెంకటస్వామి, తిరుపతిరెడ్డి, తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో తరచూ కలుసుకోవడంతో పాటు అవసరమైన సమయంలో ఒకరికొకరు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.

కాట్రాపెల్లి లో స్వామి వివేకానంద యూత్ కమిటీ ఎన్నిక

రాయపర్తి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి:
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామము లోస్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం

నిర్వహించినట్లుగానే ఈ సంవత్సరం కూడా శ్రీ వినాయక నిమజ్జన అనంతరం ఆదివారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అలాగే పాత కమిటీకి వీడ్కోలు పలుకుతూ నూతన కమిటీకి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

మరణించిన కుటుంబాలకు అండగా కాలవగడ్డ యూత్

భీమదేవరపల్లి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి :
ఆపదలో ఉన్న కుటుంబాలకు నేనున్నానంటూ కొత్తపల్లి గ్రామ కాలవగడ్డ యూత్ మానవీయతను చాటుతోంది. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తూ గత రెండేళ్లుగా సేవా

కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. ఇటీవల మృతి చెందిన తాడూరి జశ్వంత్, కుటుంబానికి యూత్ సభ్యులు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన వేళ తమవంతు సాయంగా నిలిచి బాధిత కుటుంబాలకు ధైర్యం కల్పిస్తున్నారు. కష్టకాలంలో తోడుగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు లక్కిరెడ్డి మల్లారెడ్డి, అధ్యక్షుడు బోడ తిరుపతి, ప్రధాన కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ , కార్యదర్శి పున్నం క్రాంతి, మేకల రాకేష్, ఉపాధ్యక్షుడు లింగస్వామి, కమిటీ సభ్యులు మేకల మహేందర్, కొత్తగట్టు కిరణ్, కడవేని లింగమూర్తి, నాగుల ప్రణయ్, బోడ మహేందర్, జక్కుల రాజు,నరేష్ మండప నిర్మాణ కోశాధికారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల వేళ... ఆటల పోటీలు...

అక్టోబర్ 1 నుంచి పాఠశాలల్లో ఎస్ఏ-1 పరీక్షలు

ఈ నెల 28 నుంచి ఎస్ జీ ఎఫ్ జిల్లాస్థాయి క్రీడలు

విద్యార్థుల చదువుపై పడనున్న తీవ్ర ప్రభావం

షెడ్యూల్ మార్చాలంటున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

కాటారం, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:
పాఠశాల విద్యార్థుల ప్రతిభను వెలికితీయాల్సిన క్రీడా పోటీలు.. పరీక్షల సన్నద్ధతకు అడ్డుగా మారనున్నాయి. అక్టోబర్ 1వ తేదీ నుంచి పాఠశాలల్లో విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో మూడు రోజుల ముందు నుంచే ఎస్ జీ ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలను నిర్వహించేందుకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. అయితే పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఈ క్రీడలు తీవ్ర అడ్డంకిగా మారతాయని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయంపై తల్లిదండ్రుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 28, 29, 30 వ తేదీల్లో ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ మొదలైంది. క్రీడాపోటీలు ముగిసిన మరుసటిరోజు అక్టోబర్ 1 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దీంతో క్రీడాపోటీల్లో పాల్గొనే

విద్యా ర్థులు మూడు రోజుల పాటు పాఠశాలలకు దూరంగా ఉండాల్సిరావడం, తిరిగి వచ్చిన వెంటనే పరీక్షలకు సిద్ధంకావాల్సి రావడం ఇబ్బందికరంగా మారుతుందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

సన్నద్ధతకు సమయమేది...?

సమ్మేటివ్ పరీక్షలు విద్యార్థుల విద్యాప్రగతిని అంచనా వేసే కీలకమైన పరీక్షలు, పరీక్షలకు ముందురోజుల్లో విద్యార్థులకు పాఠ్యాంశాల పునశ్చరణ, సందేహాల నివృత్తి వంటి వాటిపై దృష్టిపెట్టాల్సి ఉంటుంది. అయితే అదే సమయంలో జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహించడంతో క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత పెట్టే అవకాశం తగ్గుతుందని ఉపాధ్యాయులు అభిప్రా యపడుతున్నారు. ఒకవైపు పరీక్షలు షెడ్యూల్ ఖరారై ఉండగా, మరోవైపు అదే సమయంలో క్రీడాపోటీలను నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు అంటున్నారు. క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంపై ఎవరికి అభ్యంతరం లేదని, అయితే పరీక్షలకు ముందుకాకుండా పరీక్షలు పూర్తయిన అనం తరం పోటీలను నిర్వహిస్తే విద్యార్థులకు ఇబ్బంది ఉండ దని పలువురు ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. చదువు, క్రీడలు రెండింటిలోనూ సమానంగా రాణించేలా కార్యక్రమాల షెడ్యూల్ ను సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు సమసమాజ నిర్మాణానికి స్ఫూర్తి

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :
సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సాగించిన ఉద్యమం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి విశేషమని,

కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.
ఆదివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా★ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి, పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం బాపూజీ చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. బలహీన వర్గాల సంక్షేమం, సామాజిక సమానత్వం కోసం బాపూజీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అదే విధంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోం, ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభి గౌడ్, కుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు, అధికారులు అందరూ పాల్గొని, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహ రావు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట మల్లయ్య, ఇతర కుల సంఘాల సభ్యులు, జిల్లా అధికారులు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సాధించడమే కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన

రాయపర్తి సెప్టెంబర్ 27 ప్రజా జ్యోతి:
నిరంకుశ నిజాం పాలన కు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అగ్ర గన్యులైన తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలుసాధించడం అంటే అసమానతలతో కూడిన సమాజంలో ఆర్థిక

రాజకీయ సామాజిక న్యాయం సాధించడమే నిజమైన నివాళి అని బీసీ హక్కుల సాధన సమితి రాయపర్తి మండల గౌరవ అధ్యక్షులు గజవెల్లి అనుప్రసాద్ అన్నారు. ఆదివారం రాయపర్తి మండలం తిరుమలయపల్లి అంబేద్కర్ సెంటర్లో బీసీ హక్కుల సాధన సమితి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి మచ్చ కుమారస్వామి స్థానిక సర్పంచ్ బరిగల బాబులతో కలిసి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కొమరం భీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 1938లో పౌర హక్కుల ఉద్యమ సత్యాగ్రహం లో పాల్గొని పుత్లీ బౌలీలో అరెస్టయ్యారు అన్నారు. 1940లో న్యాయవాద వృత్తి చేసేటప్పుడు బాపూజీ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే వారి తరఫున వాదించి అనేక కేసులను గెలిపించే వారన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. నిజాం రజాకార్ భూస్వామ్య దోపిడికి వెట్టి చాకిరికి అణిచివేతకు వ్యతిరేకంగా సాయుధ తెలంగాణ పోరాటం జరుగుతున్న క్రమంలో చురుకుగా పాల్గొన్నాడన్నారు. 1952లో అసిఫాబాద్ నుంచి ఎన్నికై హైదరాబాదు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడు అన్నారు ఆ తర్వాత కూడా శాసనసభ్యుడుగా ఎన్నికై 1969లో నికార్సైన తెలంగాణ వాదిగా తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొంటూ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని అన్నారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో హాబిట్స్ పోస్ట్ ఆఫీస్ పై కోటిలో ఉన్న బ్రిటీష్ రెసిడెన్సి పై జాతీయ జెండా ఎగరవేసి సంచలనంసృష్టించారన్నారు.
రాష్ట్ర చేనేత సహకార రంగానికి విశేష కృషి చేశారన్నారు.ఆఖరికి కేసీఆర్ ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీ నామకరణం కొండా లక్ష్మణ్ నివాసం స్థలం బాపూజీ జలదృశ్యం నుంచే ప్రారంభమైంది అన్నారు .అయినప్పటికీ నేటికీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు నెరవేరలేదన్నారు. ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో ఎస్సీ ఎస్టీ, బీసీలకు వారి వాటా వారికి దక్కేలాగా ఐక్యంగా కృషిచేసి బహుజన రాజ్యం స్థాపించడమే కొండా లక్ష్మణ్ బాపూజీకి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు.
కార్యక్రమంలో మండల కోశాధికారి పాము మనోహర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్రబోయిన ఉప్పలయ్య మండల కోశాధికారి రాచకొండ పురుషోత్తం పాము మనోహర్ మెరుగు రంజిత్ గౌడ్ మెరుగు రమేష్ గడ్డం నరసింహారాములు ఆవునూరు ఎల్లయ్య గడ్డం నరేందర్ మేడ పెద్దలు దొంతర వీణ వెంకటయ్య అన్నకు సోమయ్య కుక్కల సంపత్ ఆడపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సర్పంచ్ వార్డు సభ్యులు

వెంకటాపూర్ సెప్టెంబర్ 27:
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన చేను రాములు ఇటీవల మృతి చెందారు. ఆదివారం మృతుడు చేను రాములు కుటుంబానికి నర్సాపూర్ గ్రామ సర్పంచ్ గై రుద్రమ దేవిఅశోక్,వార్డు సభ్యుల ఆధ్వర్యంలో 50 కేజీల

బియ్యం,రూ.7500 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. నిరుపేద కుటుంబమైన చేను రాములు కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన దాతలు గ్రామ సర్పంచ్ గై రుద్రమదేవి అశోక్,ఉప సర్పంచ్ నరేష్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సాదు రాజు, వార్డు సభ్యులు బెనికి గౌరీ ప్రియ శ్రీకాంత్,జూకంటి శ్రీకాంత్,చేతుల గణేష్, చిలువేరు శ్రీలక్ష్మి రమణాకర్,కళ్లెపు ప్రశాంత్,కొండమల్ల రాజేశ్వరి శ్రావణ్,అటికే శిరీష మురళీ మోహన్, పల్లెవేని రఘుపతి,బొచ్చు రాజేందర్,అటికే మురళి (కిరాణం)ఆర్ఎంపీ ఎండి సలీం పాషా,జంగిటి రాజయ్య(బస్ డ్రైవర్) ఆర్థిక సహకారంతో అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కళ్లెపు సుధాకర్,సీనియర్ నాయకులు అబ్బ గోపాల్ రెడ్డి,ఇండ్ల రవి,గుర్రం చిన్న లింగయ్య,దొడ్డె రాంచందర్ కత్తుల అశోక్,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

కాటారం, సెప్టెంబర్ 27, ప్రజా జ్యోతి:
ప్రజా హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని

పలువురు వక్తలు అన్నారు. బాపూజీ జయంతి సందర్భంగా ఆదివారం కాటారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు దోమల సమ్మయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ అనంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయ, సామాజిక రంగాల్లో విశేష కృషి చేశారని తెలిపారు. తెలంగాణ హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం బాపూజీ చూపిన మార్గం ఆదర్శనీయమని పేర్కొన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాపూజీ సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు పులి అశోక్, జిల్లా నాయకుడు మాచర్ల రాజేందర్, జయశంకర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అలుబాక సుజాత, సంఘం సభ్యులు కొండ వెంకటేశ్వర్లు, వలస వెంకటేశ్వర్లు, పల్నాటి బలరాం, దోమల రాజశేఖర్, ఎలుగం సత్యనారాయణ, ఎలగం రవీందర్, సంగం శ్రీనివాస్, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కమిటీ సభ్యులు చల్ల నారాయణ రెడ్డి, పంతకాని సమ్మయ్య, చీమల సందీప్, పసుల మొగిలి, కొట్టే ప్రభాకర్, దుర్గం తిరుపతి, ఆత్మకూరి స్వామి యాదవ్, కామిడి వెంకట్ రెడ్డి, తెప్పల ప్రభాకర్ రెడ్డి, గడవేణి దేవేందర్ యాదవ్, ఆత్మకూరి కుమార్ యాదవ్, ఐలయ్య యాదవ్, బిరెల్లి కరుణాకర్, మారపాక రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు

భువనగిరి సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమ వీరుడు,స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ,111వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణం లోని బంజారాహిల్స్ 31వ వార్డులో జయంతి కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహిం చడం జరిగింది.ఈ కార్య క్రమానికి బానోత్ సంతోష్ నాయక్అధ్యక్షత వహించారు.31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుం,షఫీక్ అహ్మద్ వార్డు పెద్దలు,ప్రజా

ప్రతినిధులు,యువత మరియు,స్థానిక ప్రజలు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజల హక్కుల కోసం,తెలంగాణ కోసం చేసిన పోరాటం చిరస్మ రణీయమని పేర్కొన్నారు. ఆయన ప్రజాసేవ,పోరాట స్ఫూర్తి మరియు త్యాగాలు నేటి తరానికి,ముఖ్యంగా యువతకు ఆదర్శప్రా యమని అన్నారు.ఈ కార్యక్రమం డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ ఈ కార్యక్రమంలో యాదగిరి మల్లయ్య కొండల్ రెడ్డి బాలు రాజేశ్వర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్లంలలో 'ఆసరా' సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణకు ఘన సన్మానం

నార్కట్‌పల్లి (ప్రజా జ్యోతి): నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో 'ఫేమస్ యూత్' సభ్యులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్

★★మేడి హరికృష్ణ★కు చిరు సన్మానం నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, సమాజంలో 'ఆసరా' సంస్థ ద్వారా హరికృష్ణ అందిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఫేమస్ యూత్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణమాట్లాడుతూ...యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో వినాయక ఉత్సవాలు నిర్వహించడమే కాకుండా, సామాజిక స్పృహ కలిగి ఉండటం అభినందనీయమని అన్నారు. యువత అంతా ఐక్యంగా ఉంటూ గ్రామాభివృద్ధికి, సామాజిక సేవకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. తనను ఆహ్వానించి ఆత్మీయంగా సన్మానించిన 'ఫేమస్ యూత్' సభ్యులందరికీ ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 'ఫేమస్ యూత్' ప్రతినిధులు, సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ కుటుంబానికి తోటి డ్రైవర్ల ఆర్థిక సహాయం

పాలకవీడు, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి): నేరేడుచర్లకు చెందిన స్కూల్ బస్ డ్రైవర్,పాలకవీడు మండలం లోనీ, బొత్తులపాలెం గ్రామ నివాసి వడ్డే శ్రీకాంత్ ఇటీవల అకాల మరణం చెందడం తీరని లోటును మిగిల్చింది. ఆయన హఠాన్మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచేందుకు తోటి స్కూల్ బస్ డ్రైవర్లు గొప్ప మనసు చాటుకున్నారు. ఆపదలో ఉన్న సహచరుడి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఐకమత్యంతో తోటి డ్రైవర్లందరూ

ఒక్కటయ్యారు. తమ వంతుగా సేకరించిన ఆర్థిక సహాయాన్ని ఆదివారం శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా తోటి డ్రైవర్లు మాట్లాడుతూ... "శ్రీకాంత్ మృతి మాకు తీరని లోటు. కష్టకాలంలో ఆయన కుటుంబానికి అండగా నిలవడం మా ప్రాథమిక బాధ్యతగా భావిస్తున్నాం. కేవలం ఈరోజే కాకుండా, భవిష్యత్తులో కూడా ఆయన కుటుంబానికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తాం" అని భావోద్వేగంతో తెలిపారు. కష్టసమయంలో తోటి ఉద్యోగి కుటుంబానికి కొండంత అండగా నిలిచి, భవిష్యత్తుకు భరోసానిచ్చిన డ్రైవర్ల ఉదారతను, మానవత్వాన్ని పలువురు స్థానికులు హృదయపూర్వకంగా అభినందించారు.

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి

నార్కట్ పల్లి, సెప్టెంబర్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): బ్రాహ్మణ వెల్లంల పద్మశాలి భవనంలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. బాపూజీ జయంతిని ఉద్దేశించి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు

చెరుపల్లి రఘుపతి మాట్లాడుతూ....ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవిని వదులుకోన్న గొప్ప వ్యక్తి బాపూజీ అని తొలిదశ ,మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన బాపూజీ గారు తన ఇంటిని సైతం ఉద్యమ కేంద్రానికి ఇవ్వడం ఆయన ఉదారత్వానికి నిదర్శన మని సహకార సంఘాలు నెలకొల్పి చేనేత మరియు చేతి వృత్తుల కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారని లక్ష్మణ్ బాపూజీ గారి ఆశయాలతో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు చెరుపెల్లి రఘుపతి కార్యదర్శలు మిర్యాల నరసింహ,ఈపూరి రామయ్య,ఉపాధ్యక్షలు ఈపూరి వెంకటేశ్వర్లు, జెల్ల రమేష్, రచ్చ వేణుమూర్తి, బావండ్ల లక్ష్మి నర్సమ్మ, మిర్యాల గోవర్ధన్, కోడి భావనారుషి, చెరుపల్లి విజయ్, గంజి వెంకటేశ్వర్లు, చెరుపల్లి వెంకటేశ్వర్లు, గోడిశాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రశ్నార్థకంగా మారడం ఆందోళనకరం

నల్లగొండ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ప్రశ్నార్థకంగా మారడం ఆందోళనకరం నకిరేకల్:

ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం పనితీరుపై ప్రశ్నలు తలెత్తడం ప్రజాస్వామ్యానికి ఆందోళనకరమని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ అన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల జాబితా తయారీకి సంబంధించిన సాంకేతిక వ్యవస్థ అధికారుల నిర్ణయాలను అమలు చేయలేని పరిస్థితి ఏర్పడితే దానికి బాధ్యత ఎవరిదో ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. గోవాలో 97 మంది అర్హులైన ఓటర్ల పేర్లకు సంబంధించిన సాంకేతిక సమస్యను ఆయన ప్రస్తావిస్తూ.. ఇది కేవలం 97 మంది ఓటర్ల సమస్యగా చూడకూడదని, ఒక్క అర్హుడైన ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఇదిలా ఉండగా, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో ఎన్నికల జాబితా నిర్వహణ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఫారం-6 మార్పులు, ఓటర్ల సమాచార వ్యవస్థ కేంద్రీకరణ తదితర అంశాలపై కనీసం 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పరిశోధనాత్మక కథనం పేర్కొందని దైద రవీందర్ తెలిపారు. ఈ అంశాలపై ఎన్నికల సంఘం పూర్తి పారదర్శకతతో ప్రజలకు సమాధానం ఇవ్వాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గోవాలో 97 మంది ఓటర్ల వ్యవహారంపై పూర్తి వివరాలను వెల్లడించాలని, ఎన్నికల జాబితా నిర్వహణలో సాంకేతిక సమస్యలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఇద్దరు ఎన్నికల కమిషనర్లు వ్యక్తం చేసిన అభ్యంతరాలపై స్పష్టత ఇవ్వాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచాలని కోరారు. తాజా పరిణామాల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని దైద రవీందర్ తెలిపారు. ఓటు హక్కు కేవలం ఒక ఓటు కాదని, అది రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్న ఆయన.. ఓటర్ల జాబితాపై

తలెత్తుతున్న ప్రతి ప్రశ్నకు ఎన్నికల సంఘం పారదర్శకంగా సమాధానం ఇవ్వాలని అన్నారు. కాగా, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పలు అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన నివేదికలపై ఎన్నికల సంఘం స్పందిస్తూ.. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ సహా తమ నిర్ణయాలన్నీ ముగ్గురు కమిషనర్ల ఆమోదంతోనే ఏకగ్రీవంగా జరిగాయని స్పష్టం చేసినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.

స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఒక వినూత్న పథకం తెచ్చాం

పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం సంతృప్తినిచ్చింది

గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదు

పాలకవీడు, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి): పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం ఎంతో సంతృప్తినిచ్చిందని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం లో రాష్ట్ర భారీ నీటిపారుదల,ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని ఎస్కేఎస్ ఫంక్షన్ హాల్ లో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు

మండలాల చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి ఆయన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం తమ ప్రభుత్వమని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పథకం లేదన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదని వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చాక 16.32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు. తెలంగాణలో మొత్తం కలిపి 1,06,28,092 రేషన్ కార్డులు ఉన్నాయని, దీంతో 3,42,57,109 మంది ఆహార భద్రత లబ్ధి పొందనున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం కలిపి 3,72,658 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డుల 1,08,011 ఉండగా ఈ రోజు కొత్తగా గరిడేపల్లి మండలంలో 20,258, పాలకీడుమండలంలో 9,095, నేరేడుచర్ల మండలంలో 14035 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని మంత్రి అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేద ప్రజలకు కడుపునిండా భోజనం పెడుతున్నామని గత ప్రభుత్వం హయాంలో ఇచ్చిన దొడ్డుబియ్యం కోళ్ల ఫారాలు, బీర్ల తయారీ, రైస్ మిల్లర్లు అక్రమాలకు ఉపయోగపడ్డాయని తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి, ప్రతి ఒక్క మనిషికి 6 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నామని రాష్ట్రంలో 85% మంది జనాభా కు కడుపునిండా అన్నం పెట్టే పథకం పెట్టడం చాలా సంతృప్తినిచ్చిందని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకం హుజూర్నగర్ లో అదేవిధంగా కొత్త రేషన్ కార్డులను తిరుమలగిరి నుండి రెండు మన జిల్లా నుండి ప్రారంభించుకో వటం చాలా సంతోషకరమైన విషయమని, అర్హులై ఉండి ఎవరికైనా కార్డు రానివారికి దరఖాస్తు చేసుకున్నచో కొత్త రేషన్ కార్డులు ఇప్పించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో , పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అగ్రికల్చర్ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న,జిల్లా ఎస్పీ కె నరసింహ, హుజూర్ నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, జితేందర్ రెడ్డి, మాజీ జడ్ పి టి సి మోటిలాల్ మాజీ ఎమ్ పి పి గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,సప్పిడి నాగిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లం కొండ నరసింహారావు, నేరేడుచర్ల, పాలకవీడు, గరిడేపల్లి, తహసిల్దార్ సైదులు, వాజిద్,స్రవంతి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చివరి వరకు తెలంగాణ కోసం పోరాడిన యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి): తొలి,మలి దశ ఉద్యమాలలో చివరి వరకు పోరాడిన యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ 111వ,జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి

వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సాగర్ రోడ్డులోని కొండ లక్ష్మణ్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం కోసం తొలి దశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఆయన పదవిని త్యాగం చేసిన మహా మనిషి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. ఉద్యమకారుడిగా బడుగు బలహీన వర్గాల కోసం హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన బాపూజీ అడుగుజాడల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడి రెక్క ఇంద్ర కుమార్, మోయిజ్,పద్మశాలి సంఘం నాయకులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పేదలకు కడుపునిండా అన్నం పెట్టే సన్న బియ్యం పథకం

రాష్ట్ర పౌరసరఫరాలు,నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి): పేదలకు కడుపునిండా అన్నం అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం ఎంతో సంతృప్తినిస్తోందని రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.ఆదివారం నేరేడుచర్ల పట్టణంలోని ఎస్కేఎస్ ఫంక్షన్ హాల్‌లో నేరేడుచర్ల,గరిడేపల్లి,పాలకవీడు మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం అందిస్తున్న పథకం దేశంలోనే వినూత్నమైనదని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు,ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల చొప్పున ఉచిత బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో సుమారు 85 శాతం జనాభాకు ఆహార భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డుల మంజూరు జరగ లేదని మంత్రి పేర్కొన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16,32,810 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,06,28,092 రేషన్ కార్డులు ఉండగా, 3,42,57,109 మంది ఆహార భద్రత పథకం ద్వారా ప్రయోజనం పొందనున్నారని వివరించారు.సూర్యాపేట జిల్లాలో మొత్తం 3,72,658 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 1,08,011 రేషన్ కార్డులు ఉండగా.. గరిడేపల్లి మండలంలో 20,258, పాలకవీడు మండలంలో 9,095, నేరేడుచర్ల మండలంలో 14,035

కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అర్హులందరికీ కార్డులు అందిస్తాం: కలెక్టర్

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ మాట్లాడుతూ సన్న బియ్యం పథకంతో పాటు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను జిల్లాలో ప్రారంభించడం సంతోషకరమన్నారు.అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు పొందని వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి కొత్త కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర అగ్రికల్చర్ కమిటీ సభ్యుడు చెవిటి వెంకన్న,జిల్లా ఎస్పీ కే.నరసింహ,హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు,నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ నూకల సందీప్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్లు సైదులు, వాజిద్, స్రవంతి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పామ్ ఆయిల్ దిగుమతి సుంకం తగ్గింపును వెనక్కి తీసుకోవాలి

రైతులకు నష్టం కలిగించే నిర్ణయాలను కేంద్రం ఉపసంహరించుకోవాలి

సూర్యాపేట జిల్లా పామ్ ఆయిల్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మన్నెం సదాశివరెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): పామ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించడం వల్ల దేశీయంగా పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని సూర్యాపేట జిల్లా పామ్ ఆయిల్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మన్నెం సదాశివరెడ్డి అన్నారు.దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర

ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు.దిగుమతి సుంకాన్ని 5.5 శాతానికి తగ్గించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.రాష్ట్ర మంత్రి కోరిన మేరకు దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 44 శాతానికి పెంచుతారని రైతులు ఆశించగా,అందుకు భిన్నంగా సుంకాన్ని కేవలం 11 శాతానికి పరిమితం చేయడం వల్ల దేశీయ పామ్ ఆయిల్ రైతులకు నష్టం జరుగుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి,రైతులకు అనుకూలమైన నిర్ణయం తీసుకోవా లని డిమాండ్ చేశారు.రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.రైతుల పక్షాన ఎలాంటి ఉద్యమాలకు పిలుపునిచ్చినా పామ్ ఆయిల్ రైతులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

బోనస్‌తో నష్టాన్ని భర్తీ చేయాలి:

కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని మార్చుకోని పక్షంలో,ఆ ప్రభావంతో పామ్ ఆయిల్ గెలల ధరలు తగ్గితే రైతులకు కలిగే నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం బోనస్ రూపంలో భర్తీ చేయాలని సదాశివరెడ్డి కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మినిమం గ్యారంటీ ప్రైస్ రూ.25,000కు అనుగుణంగా రైతులకు ధర లభించేలా చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు.వరి పంటకు ప్రత్యామ్నాయంగా పామ్ ఆయిల్ సాగును ప్రోత్సహిస్తూ ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో,రైతులకు గిట్టుబాటు ధర కల్పించినప్పుడే ఆ ప్రయత్నాలకు సార్థకత చేకూరుతుందని అన్నారు.పామ్ ఆయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహానికి అనుగుణంగా రైతులకు ధరల భరోసా కల్పించాలని కోరారు.రైతుల ప్రయోజనాలను కాపాడుతూ గిట్టుబాటు ధర అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా పామ్ ఆయిల్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మన్నెం సదాశివరెడ్డి కోరారు.

నూతన వ్యాపారాలతోనే స్థానిక యువతకు ఉపాధి :ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి

హాలియా, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): పట్టణాల్లో నూతన వ్యాపార సంస్థలు అందుబాటు లోకి రావడం వల్ల స్థానిక యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎం.సి. కోటిరెడ్డి అన్నారు.హాలియా పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'విస్తార గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్'ను ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎం.సి. కోటిరెడ్డి మాట్లాడుతూ... హాలియా వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు వ్యాపారవేత్తలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వినియోగదారు లకు శుచి, రుచికరమైన ఆహారాన్ని అందిస్తూ నిర్వాహకులు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.

వ్యాపార రంగాలు విస్తరించడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవ్వడంతో పాటు పలువురికి జీవనోపాధి లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమానులకు, నిర్వాహకులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీనివాస్,బీఆర్ఎస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి, హాలియా మాజీ పట్టణాధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,పెద్దగూడెం మాజీ సర్పంచ్ మల్ రెడ్డి మల్లారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ బెడుదూరి వెంకట్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు సైదాచారి,చిట్టిపోలు శ్రీనివాస్, పిల్లి వెంకట్ యాదవ్,మాజీ ఎంపీటీసీ గుండెబోయిన అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందూర్‌లో రాష్ట్ర స్థాయి అస్మిత రోడ్ సైక్లింగ్ పోటీలు

• జండా ఊపి ప్రారంభించిన ఎంపీ అర్విండ్ ధర్మపురి

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి): ఖేలో ఇండియా పోటీలకు నిజామాబాద్ నుండి అత్యధికంగా రిజిస్ట్రేషన్లు కావడం పట్ల ఎంపీ ధర్మపురి అరవింద్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఇందూరు బైపాస్ రోడ్డు లో ఖేలో ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అస్మిత రోడ్ సైక్లింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ అర్వింద్ ముఖ్య అతిథిగా పాల్గొని, జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. నిజామాబాద్ నుంచి దేశ, అంతర్జాతీయ క్రీడా పోటిల్లో పాల్గొన్న క్రీడాకారులు ఎన్నో పథకాలను సాధించారు అని గుర్తు చేశారు. క్రీడలను, క్రీడాకారులను కేంద్రప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, పోటీ దారులు ఓలంపిక్ పోటీలకు ఎదుగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సైక్లింగ్ క్రీడాకారులతో సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, మేయర్ ఉమారాణి, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లారెడ్డి, భూలోకం విజయ కాంత్ రావు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం మాజీ అధ్యక్ష కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య, సీనియర్ న్యాయవాది రాజేందర్ రెడ్డి, ఎస్ ఆర్ విద్యాసంస్థల డీజీఎమ్ గోవర్ధన్ రెడ్డి, నగర కార్పొరేటర్లు, 33 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు కొత్త స్ఫూర్తి..

. హిందూ పరిరక్షణ సమితి సేవలు అభినందనీయం

ప్రజాజ్యోతి, ఏర్గట్ల: వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో ఏర్గట్ల మండల కేంద్రంలోని హిందూ పరిరక్షణ సమితి చేస్తున్న సేవలు అభినందనీయంగా నిలుస్తున్నాయి. గణేష్ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు గ్రామంలోని వినాయక మండపాలకు స్ఫూర్తినిస్తూ సమితి సభ్యులు అందిస్తున్న సహకారం స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. గత రెండేళ్లుగా హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. డీజేలు, అధిక శబ్ద కాలుష్యానికి దూరంగా భజనలు, కీర్తనలు, భక్తి గీతాలతో వినాయకులను నిమజ్జనానికి తరలించేలా యువతను సమితి సభ్యులు ప్రోత్సహిస్తున్నారు. స్వయంగా భజనలు, కీర్తనలు ఆలపిస్తూ యువతలో భక్తిభావాన్ని పెంపొందిస్తున్నారు.

నిమజ్జనంలో మారుతున్న సంప్రదాయం

గతంలో వినాయక నిమజ్జనాల సందర్భంగా డీజేలు, అధిక

శబ్దాలు, ఇతర హడావుడి ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం ఏర్గట్లలో పరిస్థితుల్లో గణనీయమైన మార్పు కనిపిస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. మద్యం, డీజేలకు దూరంగా భక్తి భావంతో, భజనలు--కీర్తనలతో వినాయక నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేలా యువత ముందుకు రావడం ఆధ్యాత్మిక వాతావరణానికి దోహదపడుతోంది. ప్రతి వినాయక మండపం వద్ద యువతను ప్రోత్సహిస్తూ, భక్తి కార్యక్రమాల వైపు అడుగులు వేయించేలా హిందూ పరిరక్షణ సమితి చేస్తున్న ప్రయత్నాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. దీంతో గ్రామంలో వినాయక ఉత్సవాల నిర్వహణలో క్రమంగా సానుకూల మార్పు కనిపిస్తోందని స్థానికులు అంటున్నారు.

ప్రశాంత వాతావరణమే లక్ష్యం

రానున్న రోజుల్లో ఏర్గట్ల మండల కేంద్రంలో వినాయక ఉత్సవాలను పూర్తిగా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా యువతను మరింతగా భాగస్వాములను చేయడమే తమ లక్ష్యమని హిందూ పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక బాధ్యతతో ఉత్సవాలను నిర్వహించడం ద్వారా గ్రామంలో స్ఫూర్తిదాయకమైన వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వినాయక నవరాత్రుల నుంచి నిమజ్జనం వరకు భక్తి మార్గంలో యువతను నడిపిస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందించేలా హిందూ పరిరక్షణ సమితి చేస్తున్న సేవలను గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం

• బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) : కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సందర్భంగా హనుమాన్ జంక్షన్ లోని విగ్రహాల పార్కు లో గల ఆయన విగ్రహానికి ఆదివారం బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్యమం లో గానీ, తెలంగాణ ఉద్యమం లోగాని కీలక పాత్ర పోషించారు. ఆయన తెలంగాణ జాతిపిత అని, ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ను ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బాండ్ పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు . కొండాలక్ష్మన్ బాపూజీ తెలంగాణ మలి దశ ఉద్యమం లో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన రథ యాత్ర లో మేము భాగస్వామ్యం అయినందుకు గర్విస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామ కృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

• తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ
• ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి • మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, బహుజన హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సమాజం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నిజాం పాలనలో ప్రజలు అనేక ఆంక్షలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో బాధితుల తరపున న్యాయవాదిగా వాదించి వారికి అండగా నిలిచిన ధైర్యవంతుడని కొనియాడారు. వందేమాతరం పాడటానికే ఆంక్షలు ఉన్న సమయంలో ప్రజల హక్కుల కోసం ఆయన పోరాడారని గుర్తుచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికారం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షకు మద్దతుగా తన మంత్రి పదవికి సైతం స్వచ్ఛందంగా రాజీనామా చేసిన గొప్ప తెలంగాణవాది అని అన్నారు. తెలంగాణ సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆమె అన్నారు. సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు బలపడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆచరణలో కొనసాగించినప్పుడే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం చేసిన పోరాటాలు, ప్రజా సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర సాయిశ్రీ కృతిని సన్మానించిన గ్రాడ్యుయేషన్ అసోసియేషన్

సదాశివపేట ప్రజా జ్యోతి ఎంబీబీఎస్ ఉచిత సీటు (కేటగిరీ-ఎ) సాధించిన సదాశివపేట పట్టణానికి చెందిన ఎర్ర సాయిశ్రీకృతిని సదాశివపేట గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన ఎర్ర వీరేందర్ గౌడ్, శివలీల దంపతుల కుమార్తె సాయిశ్రీకృతి ఇటీవల విడుదలైన ఫలితాల్లో ప్రతిభ చాటి ఎంబీబీఎస్ సీటు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు విశాల్ లాడుతూ.. విద్యార్థులు దృఢ సంకల్పంతో ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సాయిశ్రీకృతి వైద్య విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఎర్ర పరమాత్మ గౌడ్, రాధాకృష్ణ, రామకృష్ణ, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం

• జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:- తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను సంగారెడ్డి లోని ఫ్రూట్ రీసెర్చ్ స్టేషన్ (ఎఫ్ఆర్ఎస్) వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. సమాజంలోని అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బాపూజీ చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాసేవ మార్గాలను నేటి తరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మూడు నోటీసులు.. అయినా కదలని అధికార యంత్రాంగం!

• మన్నాన్పల్లి అక్రమ వెంచర్‌పై డీపీఓ జోక్యంపై తీవ్ర ఆరోపణలు
• చర్యలు తీసుకోవాల్సిన అధికారులే అడ్డంకిగా మారుతున్నారా?
• అనుమతుల్లేని పనులకు అండదండలెవరివి?..
• అక్రమ పనులు ఆపే అధికారం పంచాయతీ కార్యదర్శి లేదా?
• కలెక్టర్ జోక్యానికి స్థానికుల డిమాండ్

కొండాపూర్ ప్రజా జ్యోతి కొండాపూర్ మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామ శివారులో భారీ స్థాయిలో వెంచర్ పనులు కొనసాగుతున్నాయి. అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తుండగా, ఇప్పటికే మూడు నోటీసులు జారీ చేసినప్పటికీ తదుపరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

మూడు నోటీసులు.. చర్యలు మాత్రం ఎక్కడ?

మన్నాన్పల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 36, 37, 40, 41, 42, 43, 44, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 80, 81, 82, 83, 84, 85, 86లో వెంచర్‌కు సంబంధించిన పనులు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు మూడు నోటీసులు జారీ చేసినప్పటికీ, నిర్మాణ పనులను నిలిపివేయడం లేదా నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టడంలో జాప్యం ఎందుకు జరుగుతోందని వారు ప్రశ్నిస్తున్నారు.

వెంచర్ యజమానులతో డీపీఓపై కుమ్మక్కు ఆరోపణలు..

వెరర్ నిర్వాహకులకు జిల్లా పంచాయతీ అధికారుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా డీపీఓ స్థాయిలో జోక్యం కారణంగానే అక్రమ నిర్మాణాలపై చర్యలు ముందుకు సాగడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి డీపీఓ అధికారికంగా వివరణ ఇవ్వాల్సి ఉంది. ఆరోపణల్లో వాస్తవం ఎంత? చర్యలు నిలిచిపోవడానికి పరిపాలనా కారణాలేమైనా ఉన్నాయా? అనే అంశాలపై జిల్లా యంత్రాంగం స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

చర్యలు తీసుకోవాల్సిన చోట.. అడ్డంకులు ఎందుకు?

అక్రమ నిర్మాణాలపై పంచాయతీ స్థాయిలో చర్యలు తీసుకునే అధికారం, బాధ్యత ఎవరిది? జిల్లా పంచాయతీ అధికారి జోక్యం ఏ మేరకు ఉంటుంది? ఇప్పటికే నోటీసులు జారీ చేసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోకుండా నిలిపివేయడానికి కారణాలేమిటి? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు తేలితే వాటిని తొలగించే వరకు చర్యలు కొనసాగుతాయా? లేక నోటీసులతోనే వ్యవహారం ముగుస్తుందా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అనుమతులప్పుడు కాలువలు ఓకే.. ఆ తర్వాత మాయం.

వెంచర్ అనుమతుల సమయంలో నాళాలు, కాలువలు, వాగులు తదితర నీటి ప్రవాహ మార్గాలకు సంబంధించిన అంశాలు పరిశీలించినప్పటికీ, పనులు ప్రారంభమైన తర్వాత వాటి పరిస్థితి మారుతోందనే ఆరోపణలు ఉన్నాయి. సహజ నీటి ప్రవాహ మార్గాలను ఆక్రమించారా? కాలువలు, వాగులకు ఆటంకం కలిగేలా నిర్మాణాలు చేపట్టారా? అనే అంశాలపై ఇరిగేషన్ శాఖ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

100 ఎకరాల్లో చెట్ల తొలగింపు.. అనుమతులు ఉన్నాయా?

వెంచర్ పరిధిలో సుమారు 100 ఎకరాల్లో చెట్ల తొలగింపు జరిగిందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. చెట్ల తొలగింపునకు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారా? పర్యావరణ, అటవీ నిబంధనలు పాటించారా? అనే అంశాలపై అటవీ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి

మన్నాన్పల్లి వెంచర్ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి పంచాయతీ, ఇరిగేషన్, అటవీ శాఖల అధికారులతో సంయుక్తంగా క్షేత్రస్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వెంచర్‌కు సంబంధించిన అనుమతులు, నోటీసులు, నిర్మాణాల పరిస్థితి, నీటి ప్రవాహ మార్గాలు, చెట్ల తొలగింపు తదితర అంశాలపై పూర్తి స్థాయిలో రికార్డులు పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. ఆరోపణల్లో వాస్తవం లేదంటే సంబంధిత అధికారులు పూర్తి వివరాలతో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి. "మూడు నోటీసులు జారీ చేసినా చర్యలు ఎందుకు లేవు? అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం మౌనం వీడేది ఎప్పుడు?". డిపిఓ వివరణ కోసం పలుమార్లు ఫోన్ చేసినా ఎత్తని పరిస్థితి. డిపిఓ కార్యాలయంలో సమయపాలన పాటించాలని ఆరోపణలు.

కొండాపూర్ ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్

కష్టపడి ఉద్యోగం సాధించాలి

- ఉచితం అనగానే నిర్లక్ష్యం చేయొద్దు
- ఉద్యోగం వచ్చేదాకా స్మార్ట్ ఫోన్లను, సోషల్ మీడియాను పక్కనపెట్టాలి
- పేద విద్యార్థులు ఇబ్బంది పడకూడదని మీ ఫీజును నేనే కడుతున్నా
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది కేసీఆరే
- సమయం వృధా చేయకండి
- ఉద్యోగం వచ్చిందని మీరు నా దగ్గరకు వచ్చినప్పుడే ఈ కోచింగ్‌కు సార్థకత
- కానిస్టేబుల్ అభ్యర్థులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మార్గనిర్దేశం
- సిద్దిపేట నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు కేసీఆర్ ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం

సిద్దిపేట, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) : పోలీసు ఉద్యోగాలకు ప్రిపేరయ్యే అభ్యర్థులు సమయం వృధా చెయ్యొద్దని, ఆత్మ విశ్వాసంతో కష్టపడి ఉద్యోగం సాధించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆకాంక్షించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాబు జీవన్ రామ్ భవన్ లో పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న సిద్దిపేట నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు కేసీఆర్ ఉచిత శిక్షణ శిబిరంను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు లాంఛనంగా ప్రారంభించారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఉద్యోగావకాశాలు కోల్పోకూడదనే సదుద్దేశంతో సొంత ఖర్చులతో సిద్దిపేటలో "కేసీఆర్ ఉచిత కోచింగ్ సెంటర్"ను ఏర్పాటు చేశారు. సుమారు 370 మంది అభ్యర్థులకు ఫ్రీ కోచింగ్‌తో పాటు మధ్యాహ్న భోజన వసతిని కూడా ఆయన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఆరు నెలల పాటు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటేనే ఉద్యోగం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగం వచ్చేదాక ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌కు దూరంగా ఉండాలన్నారు. హరీశన్న ఉద్యోగం

వచ్చిందని మీరు నా దగ్గరకు వచ్చినప్పుడే ఈ కోచింగ్‌కు సార్థకత ఉంటుందన్నారు. అలాగే మీకు నవంబర్ 29 వరకు కేవలం ఉద్యోగం మాత్రమే కనిపించాలి. అర్జునుడికి పక్షి కన్ను ఎలా కనిపించిందో మీ లక్ష్యం మీకు అలా స్పష్టంగా ఉండాలి. దీన్ని 'ఉచిత కోచింగ్' అని పిలవడం మానేయండి. ఉచితం అనగానే నిర్లక్ష్యం వస్తుంది, సీరియస్‌నెస్ పోతుంది. పేద విద్యార్థులు ఇబ్బంది పడకూడదని మీరు కట్టాల్సిన ఫీజును నేనే కడుతున్నాను. కాబట్టి డబ్బులు కట్టి చదువుతున్నామనే పట్టుదలతో ఉండండి. తెలంగాణ సాధించిన కేసీఆర్ పేరు మీద ఈ సెంటర్ పెట్టాను. కేసీఆర్ అంటేనే పట్టుదలకు మారుపేరు. ఆ పట్టుదలతోనే ఎవరూ రాదన్న తెలంగాణను సాధించారు. ఆయన స్ఫూర్తితోనే మీరు కూడా పట్టుదలతో చదివి ఉద్యోగం సాధించాలి అని హరీశ్‌రావు సూచించారు.

- మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది కేసీఆరే

నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ తెచ్చుకున్నాం. కాళేశ్వరంతో సిద్దిపేటకు నీళ్లు వచ్చాయి. నిధులతో సిద్దిపేట జిల్లాగా మారి, మెడికల్ కాలేజీ, కలెక్టరేట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లాంటివి వచ్చాయి. ఇక ఉద్యోగాల విషయానికొస్తే.. కేసీఆర్ రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించి 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా చేశారు. గతంలో 60-40 విధానం ఉండేది, ఆంధ్రా వాళ్లు కూడా ఇక్కడ ఉద్యోగాలు కొట్టేవారు. పోలీసు ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది కేసీఆరే. అందుకే ఈరోజు ఇంత మంది ఆడబిడ్డలు ఇక్కడ కోచింగ్ తీసుకుంటున్నారు. 370 మందిని సెలెక్ట్ చేస్తే అందులో అమ్మాయిలే ఎక్కువగా ఉన్నారు.

- చదువుతో పాటు దేహదారుఢ్యం ముఖ్యం

కానిస్టేబుల్ ఉద్యోగానికి చదువుతో పాటు దేహదారుఢ్యం కూడా ముఖ్యమన్నారు హరీష్ రావు. అలాగే మిగతా ఉద్యోగాలతో పోలిస్తే ఇందులో సమాజానికి రక్షణగా నిలబడే సామాజిక బాధ్యత ఉంటుంది. కొంతమంది అమ్మాయిలు, అబ్బాయిలు 11 గంటలకు వస్తున్నారు. రేపటి నుంచి ఉదయం 9 గంటలకల్లా క్లాసులో ఉండాలి. సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు జరుగుతాయి. ఏ ఒక్క క్లాస్ మిస్సయినా నష్టపోతారు. దయచేసి ఈ ఆరు నెలలు మొబైల్ ఫోన్లు ఆఫ్ చేయండి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, రీల్స్ చేస్తామంటే ఇక్కడికి రాకండి. ఆరు నెలలు కష్టపడితే మీ జీవితం బాగుపడుతుంది, మీ అమ్మానాన్నలు తలెత్తుకుని తిరుగుతారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

- కేసీఆర్ పాలనలో 40 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశాం

కేసీఆర్ పదేళ్ల పాలనలో 19 వేలు, 12 వేలు, 10 వేలు ఇలా మూడు సార్లు నోటిఫికేషన్లు ఇచ్చి 40 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశామని హరీష్ రావు అన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసింది. నేను అసెంబ్లీలో నిలదీస్తే 16 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చామని వాళ్లే ఒప్పుకున్నారు. పోలీసు శాఖలో 25 వేల కానిస్టేబుల్ ఖాళీలు ఉంటే కేవలం 7 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. నిరుద్యోగులు దిల్‌సుఖ్‌నగర్‌లో రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేస్తే కానీ ఆ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. ఖాళీలు లేక కాదు, ఇద్దామన్న మనసు లేకనే మోసం చేశారు. ఈ కోచింగ్ కేవలం కానిస్టేబుల్ పోస్టులకే కాదు, జాతీయ స్థాయిలో వచ్చే సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్ తదితర కేంద్ర ఉద్యోగాలకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని హరీశ్‌రావు తెలిపారు.

- మీ జీవితాల్లో నవంబర్ 29 మలుపు తిప్పాలి

నవంబర్ 29న మీకు తొలి పరీక్ష ఉంది. ఆ రోజు 'దీక్షా దివస్'. కేసీఆర్ దీక్షకు కూర్చుని తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజే, మీ జీవితాన్ని కూడా మలుపు తిప్పాలి. ఆ తర్వాత డిసెంబర్ 28న మెయిన్ ఎగ్జామ్ ఉంటుంది. ఇందులో క్వాలిఫై అయిన వారికి నా సొంత ఖర్చులతో హైస్కూల్ గ్రౌండ్ లో పీటీల ద్వారా ఫిజికల్ టెస్ట్ కోచింగ్ ఇప్పిస్తాను. ఆ తర్వాత ఫైనల్ ఎగ్జామ్ కి కూడా నేనే ఫ్రీ కోచింగ్ ఇప్పిస్తానని హరీష్ రావు తెలిపారు. అలాగే క్లాసులో చెప్పింది ఎప్పటికప్పుడు చదువుకునేలా ప్రతిరోజూ డైలీ టెస్ట్, అలాగే వీక్లీ గ్రాండ్ టెస్ట్ నిర్వహిస్తాం. అటెండెన్స్ కచ్చితంగా ఉండాలి. సిల్లీ రీజన్స్ తో దుమ్మా కొడితే తీసేసి, సీరియస్ గా ఉన్న వేరే వాళ్లకు అవకాశం ఇస్తాం. గత 12 ఏళ్లుగా నేను ఇప్పిస్తున్న కోచింగ్ ద్వారా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, టెట్ సహా ఎంతో మంది పేద పిల్లలు ఉద్యోగాలు సాధించి, నా దగ్గరకు స్వీట్ బాక్స్ తీసుకొని రావడం నాకు అత్యంత సంతృప్తినిచ్చే విషయం. మీరంతా కూడా రేపు అలా ఉద్యోగాలు సాధించి రావాలి. బంగారం కంటే సమయం చాలా విలువైంది. సమయం వృధా చేయకండి. మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టుదలతో చదివి పోలీస్ కొలువు సాధించండని హరీష్ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కడవేర్గు రాజనర్సు, కొండం సంపత్ రెడ్డి, రెడ్డి ప్రభాకర్ రెడ్డి, పాల సాయిరాం, పట్టణ బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌ఆఫ్‌తో మోటర్లు ఖరాబ్

- 24 గంటలు మోటర్లు నడపాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

చిన్నకోడూరు, సెప్టెంబర్27, (ప్రజాజ్యోతి):- రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం మోటార్లను ఆన్ ఆఫ్ పద్ధతిలో నడిపిస్తుందని అదే తరహాలో నడిపితే బేరింగులు దెబ్బతిని మోటర్లు ఖరాబ్ అవుతాయని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం నాడు రంగనాయక సాగర్ సందర్శించారు. 8 గంటల నడిపి 16 గంటలు మోటార్లను ఆఫ్ చేస్తున్నారని అలా కాకుండా 24 గంటలు మోటర్లు ఆన్ చేసి రిజర్వాయర్లను నింపాలన్నారు. రంగనాయక సాగర్ లో పూర్తిస్థాయి నీటిని నింపి కాలువల ద్వారా రైతులకు నీటిని అందించాలన్నారు. కుడికాలువ ద్వారా నంగునూరు మండలంలోని నరమెట ఆయిల్ ఫామ్ లో ఏర్పడిన నీటి కొరత తప్పిందన్నారు. రాబోయే యాసంగికి నీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట రాధాకృష్ణ శర్మ,మాణిక్య రెడ్డి,కాముని శ్రీనివాస్,ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు తదితరులున్నారు.

కుకునూరుపల్లిలో ఉల్లాస్ కేంద్రాన్ని సందర్శించిన ఢిల్లీ బృందం

కొండపాక సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):- మండల కేంద్రమైన కుకునూరు పల్లి లో జరుగుతున్న నిరక్షరాసులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న ఉల్లాస్ కార్యక్రమంలోని పరీక్షా కేంద్రాన్ని జాతీయ అక్షరాస్యత కేంద్ర విభాగం సీనియర్ కన్సల్టెంట్ యాచనా గుప్త ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ అక్షరసులుగా తయారు కావాలని సూచించారు అక్షరాస్యతతో సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. ఆమె వెంట అడిషనల్ డి.ఆర్.డి.ఓ. సుదీర్ వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి , ఎంఈఓ బచ్చలి సత్తయ్య, డిపిఎం వాసుదేవ్ సిసి శ్రీనివాసరెడ్డి కనకయ్య దేవరాజ్ వివో లు రేణుక నజీమా సందీప్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో బాధ్యతాయుత ఆలోచన పెంచాలి

- మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీలో ప్రశ్నిస్తా
- ప్రైవేట్ విద్యాసంస్థల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- గురువులే సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 27 , (ప్రజాజ్యోతి): విద్యార్థుల ప్రతిభను కేవలం మార్కులు, ర్యాంకులతో అంచనా వేయకుండా వారిలో సామాజిక బాధ్యత, మానవీయ విలువలు పెంపొందించేలా విద్యాబోధన సాగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలోని కొండా భూదేవి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సమాజం పట్ల అవగాహన, బాధ్యత, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చాలని సూచించారు. ఉపాధ్యాయులు అందించే విద్యాబుద్ధులే ప్రతి ఒక్కరి జీవితానికి పునాది అవుతాయన్నారు. దేశానికి బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేసే గొప్ప బాధ్యత గురువులపై ఉందన్నారు. మంచి సమాజ నిర్మాణం విద్యాసంస్థల నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు. విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారన్నారు. విద్యార్థుల చేతుల్లో సెల్‌ఫోన్ల వినియోగం పెరగడం కంటే పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలని హరీశ్‌రావు సూచించారు. పుస్తకాలు చదివే అలవాటు వల్ల జ్ఞానంతో పాటు జీవితంపై అవగాహన, సమాజంపై బాధ్యత పెరుగుతుందని చెప్పారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, భారతీయ సంప్రదాయాలు, విలువలను పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో మెగా డీఎస్సీ, పెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీపై హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ విషయంలోనూ నిరుద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అంశాలపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తానని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థల విస్తరణతో చిన్న, మధ్యస్థాయి ప్రైవేట్ పాఠశాలలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని హరీశ్‌రావు సూచించారు. విలువలతో కూడిన విద్య అందితేనే సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులు తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, నాయకులు రాజనర్సు, సాయిరాం, టీపీఎస్ఏ అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు రజనీకాంత్‌రెడ్డి, రమేష్, సంపత్‌కుమార్, సంతోష్, హనుమంతరెడ్డి, సురేందర్‌రెడ్డి, సంతు, లింగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకోవడం గౌరవం

- మరింత సేవ చేయడం బాధ్యత
- సమాజానికి తిరిగి ఇవ్వాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలి
- వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలు అభినందనీయం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 27 , (ప్రజాజ్యోతి): సమాజానికి విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి సత్కరించడం ద్వారా మరింత మందిని సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహించవచ్చని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అవార్డు అందుకోవడం సేవకు ముగింపు కాదని, భవిష్యత్‌లో మరింత బాధ్యతతో పనిచేయడానికి అది ప్రేరణ కావాలన్నారు. వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ సదస్సు, అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి పురస్కారాలతో గౌరవించడం మంచి సంప్రదాయమన్నారు. ఒక వ్యక్తి చేసిన సేవను సమాజం గుర్తించడం ద్వారా మరికొందరిలోనూ సేవా స్ఫూర్తి పెరుగుతుందని తెలిపారు. సేవ చేసిన వారిని ప్రోత్సహించడం కూడా సమాజానికి చేసే సేవలో భాగమేనన్నారు. వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని హరీశ్‌రావు అన్నారు. విద్య, వైద్యం, రక్తదానం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత వంటి అనేక రంగాల్లో సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. రాష్ట్రం, దేశం దాటి అంతర్జాతీయ స్థాయిలోనూ సేవా కార్యక్రమాలను విస్తరించడం సంతోషకరమని తెలిపారు. వాసవి వనిత విభాగం చేపడుతున్న సేవా కార్యక్రమాలు కూడా స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆదర్శాలను పాటిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడమే నిజమైన సేవాభావానికి నిదర్శనమన్నారు. మనిషి ఎంత సంపాదించాడనేది కాదని, సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని సమాజ హితం కోసం వినియోగించాలనే ఆలోచన గొప్పదన్నారు. తమ వల్ల ఎంతమంది జీవితాల్లో మార్పు వచ్చిందన్నదే వ్యక్తి జీవితానికి అసలైన విలువను ఇస్తుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేద విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందించడం, నిరుపేదలకు వైద్య సహాయం చేయడం, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి ఎంతో మేలు చేయవచ్చన్నారు. అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపిన ఆయన.. పురస్కారం మరింత బాధ్యతను పెంచుతుందని అన్నారు. ఒకరి సేవ నుంచి మరొకరు స్ఫూర్తి పొంది సేవా కార్యక్రమాలను విస్తరించాలని ఆకాంక్షించారు. సేవా భావం ఒకరి నుంచి మరొకరికి విస్తరిస్తూ సమాజంలో పెద్ద మార్పుకు దోహదపడాలన్నారు. యువత కేవలం విద్య, ఉద్యోగం, ఆర్థిక ప్రగతిపైనే దృష్టి పెట్టకుండా సామాజిక బాధ్యతను కూడా గుర్తించాలన్నారు. జీవితంలో ఎదగడంతో పాటు తమ చుట్టూ ఉన్నవారికి అండగా నిలిచే గుణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో విద్య, వైద్యం, మహిళా సాధికారత, యువత ఉపాధి, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో వాసవి క్లబ్ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని హరీశ్‌రావు ఆకాంక్షించారు. సామాజిక సేవా సంస్థలు, ప్రజలు కలిసి పనిచేస్తే సమాజంలో మరింత వేగంగా సానుకూల మార్పు తీసుకురావచ్చని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన వాసవి క్లబ్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ అంతర్జాతీయ నాయకులు గంప శ్రీనివాస్, కోర్తివాడ రాజేందర్, అబ్బర్వర్ నేతి వేణుకుమార్, జిల్లా వైస్ గవర్నర్ డా. మాంకాల నవీన్ కుమార్, అంతర్జాతీయ సమన్వయకర్తలు గంప కృష్ణమూర్తి, పుల్లూరు శివకుమార్, మాంకాల శ్రీనివాస్ తదితరులు పాల్గొని సదస్సును విజయవంతం చేసి, అవార్డులు అందుకున్న క్లబ్ నాయకులను అభినందించారు.

అక్టోబర్ 4 న ఓయూలో జరిగే సభను విజయవంతం చేయాలి

- తొగుటలో మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సభ పోస్టర్ ఆవిష్కరణ

తొగుట, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి): రోస్టర్ సవరణ సాధన కోసం అక్టోబర్ 4న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సభను విజయవంతం చేయాలని మాల విద్యార్థి సంఘాల జేఏసీ కన్వీనర్ మాదాస్ రాహుల్ పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన పోస్టర్‌ను తొగుట మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదాస్ రాహుల్, అందె ప్రవీణ్, అరుణ్, నర్సింహులు, బాలనర్స్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదాస్ రాహుల్ మాట్లాడుతూ మాల సమాజ హక్కుల పరిరక్షణకు, రోస్టర్ విధానంలో ఉన్న సమస్యలను సరిదిద్దుకునేందుకు ఈ సభ కీలకమన్నారు. మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే మహాసభకు మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్, దిలీప్, బత్తుల రమేష్‌తో పాటు మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేది కార్యకర్తలే

ప్రతి కార్యకర్త పార్టీ కోసం శ్రమించాలి : తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు,పెద్దేముల్ సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి : ప్రభుత్వం పేద సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను పార్టీ కార్యకర్తలే ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని తాండూరు

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజు పెద్దేముల్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ హాజరయ్యారు. ప్రత్యేకంగా అన్ని గ్రామాలలో నూతనంగా నియమించిన అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి నాయకులు ఎంత ముఖ్యమో, ఆ పార్టీకి కార్యకర్తలు కూడ అంతకంటే ముఖ్యమైన బలం బలగం అన్నారు. కార్యకర్తలు పదవితో సంబంధం లేకుండా ప్రజలతో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకోవలన్నారు.పదవిలో ఉన్న వారికంటే ప్రజల్లో మీకు ఎక్కువ ఆదరణ ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ కోసం పడే కష్టం,బాధ నాకు బాగా తెలుసు అన్నారు.అందుకే మీ అందరినీ కలవాలని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి చేరేలా కార్యకర్తలు పని చేయాలన్నారు.గ్రామాల్లో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో మనం గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతీ బూత్ స్థాయిలో మన కార్యకర్తలు చురుకుగా సమన్వయంతో పనిచేయాలన్నారు. గత పాలకులు ఎక్కువ

అబద్దాలు చెప్పారు మనం వాళ్ళలాగా చెప్పలేదు, చేసి చూయిస్తున్నాం అని దీమా వ్యక్తం చేశారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రేషన్ కార్డులు, పెన్షన్ లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు ఋణమాఫీ,ఎంతో మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, పాఠశాలను బాగు చేసుకున్నామన్నారు. గత పాలకులు కోట్పలి ప్రాజెక్ట్ ను 30 ఏళ్లలో ఎవ్వరు పట్టించుకోలేదని విమర్శించారు. తాండూరు ఎమ్మెల్యే గా బాధ్యత లు చేపట్టిన తదుపరి దాదాపు రూ 90 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో ఎస్ హెచ్ జి స్కూల్ కాంపౌండ్ వాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేశాం. పనులు జరుగుతున్నాయి. తాండూరులో ఏటీసీ సెంటర్, యాలాల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, బషీరాబాద్ లో జూనియర్ కళాశాల మంజూరు చేశాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,పలు గ్రామాల సర్పంచ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాయమంతో మానసిక ప్రశాంతత

తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య

తాండూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి : వ్యాయామం చేయడంతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య సూచించారు. ఆదివారం తాండూరు పట్టణానికి చెందిన జై శ్రీరామ్ వాకింగ్ టీమ్ సభ్యులతో కలిసి పట్టణంలో ని సేయింట్ మర్క్స హై

స్కూల్ ప్రాంగణంలో యోగా, వాకింగ్ సభ్యులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మన ఆరోగ్యం,ప్రశాంత కోసం రోజువారీ జీవనశైలి లో వాకింగ్ చేయడం అలవాటుగా మార్చుకోవాలి అన్నారు.ప్రతి రోజూ ఉదయం యోగా అలాగే వాకింగ్ చేయడం తో అనారోగ్య సమస్యలు దరి చేరయని ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. మంచి ఆరోగ్యం కోసం యోగా ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువు పట్టణ ప్రముఖులు, వ్యాపారారులు తదితరులు ఉన్నారు.

బిజెపి జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ ఘన సన్మానం

మన్ కి బాత్ లో అనేక విషయాలు

దేశ ప్రజల ఆలోచన విధానాలు తెలుసుకునే ఒక వేదిక

మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ బంటారం భద్రేశ్వర్

తాండూరు సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి :– భారత ప్రధాని నరేంద్ర మోడీ 2014 అక్టోబర్ 3న ప్రారంభించిన మన్ కి బాత్ కార్యక్రమంతో ఎన్నో విషయాలు

వెలుగులోకి వచ్చాయని బిజెపి సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలో మన్ కీ బాత్ 138 వ ఎపిసోడ్ ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు పలు అంశాలపై చర్చించారు. మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ బంటారం భద్రేశ్వర్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా రేడియో కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న అనేక విశయాలపై ప్రజలతో నేరుగా తెలుసుకోవడం కోసం ఈ కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు యు రమేష్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాలాల మాజీ ఎం పి పి బాలేశ్వర్ గుప్త, బి ఎస్ యన్ ఎల్ డైరెక్టర్ గాజుల శాంత్ కుమార్, జిల్లా కో కన్వీనర్ కృష్ణ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం, సీనియర్ నాయకులు పటేల్ విజయ్ కుమార్, ఎస్ ఐ ఆర్ అసెంబ్లీ కన్వీనర్ బండారి శ్రీకాంత్,పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు, ఉపాధ్యక్షుడు దోమ కృష్ణ, కోట్ల నరేందర్, బబ్లూ,తదితరులు ఉన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

డప్పు ఎల్లమ్మ కు ఘన నివాళి

బషీరాబాద్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామంలో ప్రభుత్వ, గ్రామపంచాయతీ కార్యక్రమాల సమాచారాన్ని డప్పు చాటింపు ద్వారా ప్రజలకు చేరవేస్తూ

సేవలందించిన వార్డు సభ్యులు డప్పు కాశీనాథ్ డప్పు ఎల్లమ్మ సేవలు చిరస్మరణీయం. మరణం గ్రామానికి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామ అని సర్పంచ్ అన్నారు. వారి కుటుంబానికి సర్పంచ్ సీమా సుల్తానా అబ్దుల్ ఖాలిద్ తరఫున రూ5,000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తమ్మన్న వార్డు సభ్యులు గోవింద్ రాథోడ్, మున్నూరు శమప్ప, డప్పు కాశీనాథ్ అలాగే ఇబ్రహీం, ఖలీల్, ఆసిఫ్ పాల్గొన్నారు.మైల్వార్ గ్రామపంచాయతీ సభ్యుల తరఫున డప్పు ఎల్లమ్మ ఘన నివాళులు తెలిపారు.

గణేష్ లడ్డు సొంతం చేసుకున్న వడ్డే మమత రాఘవేందర్ దంపతులు

అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి) : ఎన్టీఆర్ నగర్ ఫేస్ వన్ లో నివసిస్తున్న వి బి 8 న్యూస్ డైరెక్టర్ వడ్డే మమత రాఘవేందర్ పుణ్య దంపతులు వారి కాలనీలో శ్రీ విముఖ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి కొలువై ఉండి 11 రోజులు ఘనంగా పూజలు అందుకున్న ఘనపయ్య మండపంలో గల లడ్డును వేలం పాట లో లక్ష పదివేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీలో కొలువైన గణపయ్య వద్ద పూజలందుకున్న లడ్డూను సొంతం చేసుకుంటే సుఖ సంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని తమకు నమ్మకం అన్నారు. ప్రజలందరిపై ఆ గణపయ్య ఆశీస్సులు అన్నివేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల కీలక పాత్ర: కొప్పుల మహేష్ రెడ్డి

జర్నలిస్టులకు అండగా ఉంటామని హామీ,

జిల్లా మహాసభలో జర్నలిస్టుల సన్మానం

పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి): సమాజంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పరిగి మాజీ ఎమ్మెల్యే

కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే -హెచ్ 143) జిల్లా మహాసభలో తెలంగాణ ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగంపై నిర్మాణాత్మక ప్రశ్నలు సంధిస్తూ, పరిపాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సాగేందుకు మీడియా కీలక బాధ్యత నిర్వర్తిస్తోందని అన్నారు.

ప్రజాస్వామ్య విలువలను కాపాడే దిశగా జర్నలిస్టులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజల తరఫున తమ విధులను నిర్వర్తించే పాత్రికేయులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ పార్టీ కూడా సహకరిస్తుందని తెలిపారు. మహాసభ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్ అలాగే యూనియన్ పరిగి డివిజన్ అధ్యక్షులు వి.శ్రీనివాస్ రావు కొప్పుల మహేష్ రెడ్డిని సన్మానించి జ్ఞాపికను అందజేసారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు, సభ్యులు, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కలం.. సేవ.. రక్తదానం!

20 ఏళ్ల పాత్రికేయ ప్రస్థానంలో 13వ సారి రక్తదానం

ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న ఈనాడు రిపోర్టర్ ఆలంపల్లి రాజశేఖర్‌రెడ్డి

చేవెళ్ల, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి): ప్రజా సమస్యలను తన కలంతో వెలుగులోకి తీసుకురావడమే కాదు.. ఆపదలో ఉన్నవారికి తనవంతు సాయం

చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు ఈనాడు రిపోర్టర్ ఆలంపల్లి రాజశేఖర్‌రెడ్డి. పాత్రికేయుడిగా 20 ఏళ్లుగా ప్రజల సమస్యలపై పనిచేస్తున్న ఆయన తాజాగా 13వ సారి రక్తదానం చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవొచ్చనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు రక్తదానానికి ముందుకు వస్తున్నట్లు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ఒక యూనిట్ రక్తం అవసరమైన సమయంలో ఒకరి ప్రాణాన్ని నిలబెట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకుని అవసరమైనప్పుడు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపు

నిచ్చారు. గత రెండు దశాబ్దాలుగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న రాజశేఖర్‌రెడ్డి ప్రజా సమస్యలు, సామాజిక అంశాలతో పాటు పేదలు, బలహీన వర్గాల సమస్యలను తన కథనాల ద్వారా వెలుగులోకి తీసుకువస్తున్నారు. మరోవైపు సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వామ్యం అవుతూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. రక్తదానం అనంతరం మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం చేతుల మీదుగా రాజశేఖర్‌రెడ్డి సర్టిఫికేట్ అందుకున్నారు.

చిలుకూరులో ఘనంగా వినాయకుడి నిమర్జనం లడ్డూ వేలం

రూ.99,500లకు లడ్డూ ప్రసాదం దక్కించుకున్న ఆంజనేయులు

రూ.60 వేలతో వేలంపాటలో ఊరడి రాజు

మొయినాబాద్ : సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి): మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామంలో శ్రీరామ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ ప్రసాదం వేలంపాట భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డూ వేలంపాటను నిర్వహించారు. ఈ వేలంపాటలో గ్రామానికి చెందిన భక్తులు, యువకులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వేలంపాటలో లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు పలువురు పోటీ పడ్డారు. చివరకు ఆంజనేయులు రూ.99,500లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. అలాగే మరో లడ్డూ ప్రసాదాన్ని ఊరడి రాజు రూ.60,000లకు వేలంపాటలో దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న భక్తులను శ్రీరామ సేన యూత్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. ప్రతి ఏడాది వినాయక చవితి సందర్భంగా నిర్వహించే లడ్డూ వేలంపాటకు గ్రామంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని వేలంపాటను విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. యువత ఆధ్వర్యంలో ఉత్సవాలను క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. వేలంపాట అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామ సేన యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

పోలీసులపై కత్తితో దాడి చేసిన యువకుడు అరెస్ట్

వినాయక నిమజ్జన శోభాయాత్రలో విధులకు ఆటంకం – ఇద్దరు పోలీసు సిబ్బందికి గాయాలు

పరిగి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి): పరిగి పట్టణంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందిపై కత్తితో దాడి చేసిన యువకుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం, సెప్టెంబర్ 25న పరిగి మార్కెట్ రోడ్డులోని అయోధ్య సేన వినాయక మండపం నుంచి వివేకానంద విగ్రహం వరకు నిర్వహించిన వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా బందోబస్తు విధులు కొనసాగుతున్నాయి. అదే రోజు రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో అయోధ్య సేన వినాయక మండపం వద్ద అనేమోని తరుణ్ వంశీ యాదవ్ అనే వ్యక్తి మణి మరియు మరికొందరితో గొడవపడుతూ న్యూసెన్స్ చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి చేరుకున్న పోలీసులు అతడిని మందలించి వెళ్లిపోవాలని సూచించగా, మణిని చంపుతానంటూ బెదిరించి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. అనంతరం సెప్టెంబర్ 26న తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో వినాయక శోభాయాత్ర వివేకానంద విగ్రహం వద్దకు చేరుకున్న తర్వాత, శోభాయాత్రను మెయిన్ రోడ్డు వైపు పంపిస్తున్న సమయంలో తరుణ్ వంశీ యాదవ్ టీచర్స్ కాలనీ వైపు నుంచి వచ్చి ట్రాక్టర్ డ్రైవర్‌కు కత్తి చూపించి ట్రాక్టర్ తాళాలు లాక్కొని శోభాయాత్రను అడ్డుకున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో తన వద్ద ఉన్న కత్తితో మణిపై దాడి చేసేందుకు ప్రయత్నించగా, బందోబస్తులో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, పీసీ–6613 నర్సింలు అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో నిందితుడు హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులుపై కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించగా, తప్పించుకునే క్రమంలో ఆయన ఎడమ చేతి మణికట్టు పైభాగానికి స్వల్ప గాయం అయింది. అనంతరం పీసీ నర్సింలుపై కత్తితో దాడి చేసి ఆయన ఎడమ డొక్క భాగంలో గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే ఇతర పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. గాయపడిన పీసీ నర్సింలును పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు రిఫర్ చేశారు. హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు పరిగిలోనే చికిత్స పొందారు. హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిగి పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడు అనేమోని తరుణ్ వంశీ యాదవ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడులు చేయడం, బెదిరించడం, విధులకు ఆటంకం కలిగించడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ ఎన్‌రోల్‌మెంట్.. స్పీడ్ పెంచండి!

అర్హులైన పట్టభద్రులంతా నమోదు చేసుకునేలా చూడాలి

యూత్ కాంగ్రెస్ నేతలకు జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి సూచన

చేవెళ్ల, సెప్టెంబరు 26 (ప్రజా జ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి సూచించారు. అర్హులైన పట్టభద్రులంతా ఎన్‌రోల్‌మెంట్ చేసుకునేలా గ్రామాలు, మండలాల వారీగా విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు. చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన

సమావేశంలో ఎన్‌రోల్‌మెంట్‌పై కార్యాచరణపై చర్చించారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి ఎన్‌రోల్‌మెంట్ ప్రక్రియను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నాగేందర్‌రెడ్డి సూచించారు. అర్హులైన పట్టభద్రులకు ప్రక్రియపై అవగాహన కల్పించి, నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి రాంరెడ్డి, చేవెళ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాల్గారి కార్తీక్‌రెడ్డి, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్‌రెడ్డి, నవాబుపేట మండల అధ్యక్షుడు శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఎం.డి. జాఫర్, శివకుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ ఏర్పాట్ల పై అధికారుల కసరత్తు

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):
ఈ నెల 30న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ లో నిర్మించిన నూతన సమగ్ర జిల్లా కార్యాలయాల (కలెక్టరేట్) భవన ప్రారంభోత్సవం జరగనుంది. సీఎం పర్యటనను పురస్కరించుకుని ఆదివారం రోజు జిల్లా యంత్రాగంతో కలిసి నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నూతన కలెక్టరేట్ ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంతో పాటు

చుట్ట పరిసర ప్రాంతాల్లో పర్యటిస్తూ పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ దీపాలు (లైటింగ్), వాహనాల పార్కింగ్ వసతులను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. ప్రారంభోత్సవ సమయానికి ఎలాంటి లోటు పాట్లు లేకుండా కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. సీఎం పర్యటన ఏర్పాట్ల పై నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్.. నగర పరిసరాల పరిశుభ్రత, నూతన కార్యాలయ ప్రాంగణంలో మెరుగైన వసతి సౌకర్యాల పై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా యంత్రాగం సమన్వయంతో నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది మెరుగైన ఏర్పాట్లు పూర్తి చేసి... ప్రారంభోత్సవం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈలు వెంకటేశ్వర్లు, దేవేంధర్ రెడ్డి, ఏఈలు, పారిశుధ్య విభాగం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా

భీమారం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి): భీమారం మండలం రాజలింగంపేట, మోత్కురావుపేట, పసునూర్ గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు

అందజేశారు. కుక్కదువ్వ లక్ష్మి రూ.29 వేలు, రాజారపు నడిపి గంగారం రూ.25 వేలు, కోర్ర చిన్న గంగారం రూ.45 వేలు, రాజాం మామిడిపల్లి రూ.60 వేలు, పోతూ లావణ్య రూ.60 వేలు, నునావత్ రజిత రూ.45 వేలు, పోతాని రాజేష్ కుమార్ రూ.35 వేల విలువైన చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నీరటి మల్లేశం, సర్పంచ్ దాసరి గణేష్, ఉపసర్పంచ్ నేరెళ్ల రాజు, మాజీ సర్పంచులు దుంపెట లక్ష్మీనారాయణ, లచ్చ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నాటి స్నేహం.. నేటి అండ

చక్రపాణి కుటుంబానికి టెన్త్ మిత్రుల రూ.50 వేల ఆపన్నహస్తం

ఎండపల్లి, సెప్టెంబర్ 27, ప్రజాజ్యోతి:
చదువుకున్న నాటి స్నేహాన్ని మరువకుండా టెన్త్ క్లాస్ మిత్రులు మానవతా దృక్పథంతో అండగా నిలిచి ఆపన్నహస్తం అందించారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలం లోని గొడిశెలపేటకు చెందిన తంగళ్లపల్లి చక్రపాణి కుటుంబానికి ఆయనతో కలిసి చదువుకున్న 1983–84 టెన్త్ బ్యాచ్ మిత్రులు రూ.50 వేల ఆర్థిక సాయం

అందజేశారు. చక్రపాణికి ఇద్దరు కుమార్తెలు ఉండటంతో కుటుంబానికి భరోసా కల్పించాలనే ఉద్దేశంతో మిత్రులు ఈ సహాయాన్ని అందించారు.ఈ మేరకు 21 మంది మిత్రులు తమ వంతుగా నగదును సమకూర్చి రూ.50 వేలు పోగు చేశారు. ఆదివారం గొడిశెలపేటకు వెళ్లి చక్రపాణి భార్య భవానీ, కుమార్తెలకు నగదును అందజేశారు. అనంతరం చక్రపాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
కార్యక్రమంలో టెన్త్ క్లాస్ మిత్రులు తోడేటి మురళి, వైద్య వెంకటేశ్వర్లు, గుర్రం నంది రెడ్డి, గంద్ర రాజేందర్‌రావు, సింహరాజు శ్రీనివాస్‌తో పాటు మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు. కాగా ఆపద సమయంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన టెన్త్ బ్యాచ్ సభ్యుల మానవతా దృక్పథాన్ని పలువురు అభినందించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

బుగ్గారం సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి): మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన కీలక పాత్రను, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పద్మశాలి మండల సంఘం అధ్యక్షుడు బండారి మహేష్, మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు బుదారపు పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు చెట్‌పెల్లి రజనర్సు, న్యాయ సలహాదారు మామిడాల శ్రీకాంత్ కుమార్, బలపెల్లి లక్ష్మణ్, బుదరపు ఇస్తారి, లక్ష్మణ్ తదితర నాయకులు, సంఘం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా కృషి చేయాలి

నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఏర్పాటుపై ప్రత్యేక సమావేశం

బుగ్గారం సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి):
పాత్రికేయుల హక్కులు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని మండల పాత్రికేయులు నిర్ణయించారు. మండల

కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ–నల్ల పోచమ్మ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం మండల పాత్రికేయుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ నిర్వహణ, పాత్రికేయుల సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ప్రస్తుత ప్రెస్‌క్లబ్ కమిటీ పదవీకాలం ముగియడంతో నూతన కమిటీ ఏర్పాటు చేయాల్సిన నేపథ్యంలో ఎన్నికల నియమ నిబంధనలు, విధివిధానాలపై చర్చించారు. నూతన కమిటీ ఏర్పాటుపై వచ్చే ఆదివారం మరోసారి ప్రత్యేక సమావేశం నిర్వహించి, తదుపరి కార్యాచరణను నిర్ణయించాలని తీర్మానించారు. నూతన కమిటీ ఎన్నికైన అనంతరం పాత్రికేయుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.సమావేశంలో ఓజ్జల రమేష్ (సాక్షి), ఆర్తి శ్రీకాంత్ (ఈనాడు), మొగిలి సుదన్ (ఆంధ్రజ్యోతి), బుక్క ప్రవీణ్‌కుమార్ (ప్రజాజ్యోతి), నక్క చంద్రమౌళి (మనం), ఏలేశ్వరం గౌరీశంకర్ (బతుకమ్మ), కట్ట రాజేందర్ (సాక్షి డిజిటల్), మమ్మద్ అబ్దుల్ రెహమాన్ (తెలంగాణ శక్తి), పల్లెర్ల భూమయ్య (నవశక్తి), కోసరి శ్రీనివాస్ (తెలంగాణ గణం), ముత్యాల సురేష్ (వే టు న్యూస్), పల్లెర్ల వంశీ (ప్రజాదర్బార్), దొంతమల్ల సురేష్ (ప్రజాముద్ర), మేడిపల్లి గంగాధర్ (కేకే న్యూస్) తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌కు నో చెప్పండి - పర్యావరణాన్ని కాపాడండి

రాయికల్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ 2026 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే

కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు భూపతిపూర్ జిపి వద్ద ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గ్రామాన్ని పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా మార్చే లక్ష్యంతో భూపతిపూర్ గ్రామంలో జెడ్పిహెచ్ ఎస్ విద్యార్థులతో ప్లాస్టిక్ రహిత సమాజంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లపై, కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా తగిన విధంగా పారవేయాలని సూచిస్తున్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులు, పేపర్ బ్యాగులు, పునర్వినియోగ వస్తువులను ఉపయోగించాలని ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రతి కుటుంబం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తే గ్రామాన్ని పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని నిర్వాహకులు తెలిపారు. అనే నినాదాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ రహిత భూపతిపూర్ కోసం గ్రామంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన మహేందర్,ఉప సర్పంచ్ మూగల సంజీవచారి కార్యదర్శి ఆదిత్య రాజ్, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్ వార్డ్ మెంబెర్ మంత్రి కొమురయ్య, సోమ రమేష్ రెడ్డి , మాజీ ఎస్ ఎం సి చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్, హై స్కూల్ విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిరిసిల్ల బహిరంగ సభను విజయవంతం చేద్దాం

గ్రామగ్రామం నుంచి భారీగా తరలిరండి : కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా పిలుపు

కొనరావుపేట,సెప్టెంబర్.26(ప్రజాజ్యోతి):
ఈ నెల 30 న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కొనరావుపేట మండలంలోని ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం కొనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బహిరంగ సభ ఏర్పాట్లు, గ్రామాల వారీగా ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించడం, పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ.. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగుతున్నాయన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ శ్రేణుల ఐక్యతే మన బలమని, భారీ బహిరంగ సభ విజయమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచులు సింగం శ్రీహరి, అప్పాల నాగభూషణం, నరేశ్ నాయక్, శేఖర్ రెడ్డి, నాగరాజు, అంబటి శేఖర్, శ్రీకాంత్, తిరుపతి నాయక్, వెంకటేష్, ప్రశాంత్ తదితరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మిత్రబృందం ఆర్థిక భరోసా

సురేందర్ కుటుంబానికి ఈటల రాజేందర్ రూ.10 వేల సాయం..

మిత్రుల నుంచి రూ.46 వేల ఆర్థిక సహకారం

ఇల్లందకుంట, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):
ఇటీవల మృతి చెందిన ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఎర్రబాటి సురేందర్ (49) కుటుంబానికి మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. గతంలో తన వద్ద డ్రైవర్‌గా పనిచేసిన సురేందర్ అకాల మరణం పట్ల ఈటల రాజేందర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సమయాభావం కారణంగా కుటుంబాన్ని నేరుగా పరామర్శించలేకపోయానని విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈటల వ్యక్తిగత సహాయకుడు ఎదులాపురం నరేందర్, మాజీ సర్పంచ్ తిప్పరవేణి మొగిలి, ఉపసర్పంచ్ ఇంగిలే లక్ష్మయ్య, ఇంగిలే రమేష్, గారంపల్లి శ్రీనివాస్, అంతడుపుల సారయ్య, చిలుక వీరస్వామి, ఇంగిలే సురేష్, సానవేన శ్రీనివాస్, కొత్త శ్రీనివాస్, మేకల రామస్వామి, గారంపల్లి మురళి, లక్ష్మయ్య, సుమన్, అనిల్, ఎర్రబాటి రమేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.
శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఎర్రబాటి సురేందర్ అకాల మరణంతో ఆయన కుటుంబం ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో మిత్రబృందం అండగా నిలిచింది. సురేందర్ మిత్రులంతా కలిసి రూ.46 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి మిత్రులు ఆర్థిక సహకారం అందించడం పలువురి ప్రశంసలు అందుకుంది.

బీజేపీలో బుగ్గారం నేతలకు కీలక బాధ్యతలు

బుగ్గారం సెప్టెంబర్ 27(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అనుబంధ మోర్చాల్లో బుగ్గారం మండలానికి చెందిన పలువురు నాయకులకు కీలక బాధ్యతలు దక్కాయి. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా వివిధ పదవులకు నియామకాలు చేపట్టారు.బుగ్గారం

గ్రామానికి చెందిన సుంకం ప్రశాంత్‌ను బీజేపీ జగిత్యాల జిల్లా ఓబీసీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్‌గా, సిరికొండ గ్రామానికి చెందిన కేతిరెడ్డి రవీందర్‌రెడ్డిని జగిత్యాల జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా కోశాధికారిగా నియమించారు.అలాగే శేకల్ల గ్రామానికి చెందిన అమర్‌సింగ్ ఠాకూర్‌ను బీజేపీ జగిత్యాల జిల్లా ఓబీసీ మోర్చా ఆఫీస్ జాయింట్ సెక్రటరీగా నియమిస్తూ పార్టీ బాధ్యతలు అప్పగించింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్థానికంగా పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

అక్షరాస్యత పెంపే లక్ష్యంగా ఉల్లాస్ పరీక్ష

రాయికల్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)
వయోజనుల్లో అక్షరాస్యతను పెంపొందించి, చదవడం, రాయడం, ప్రాథమిక సంఖ్యా పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు రోజువారీ

జీవితంలో వాటిని వినియోగించుకునేలా చేయడమే ఉల్లాస్ పరీక్ష ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, చైర్మన్ కట్కం రవీందర్ ఆధ్వర్యంలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 180 మంది హాజరై పరీక్ష రాసినట్లు మెప్మా టీఎంసీ రాధా తెలిపారు. అక్షరాస్యతతో పాటు ఆర్థిక, డిజిటల్, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ద్వారా వయోజనుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘంలో బాపూజీ జయంతి

చొప్పదండి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి):
చొప్పదండి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. చైర్పర్సన్ వడ్లూరి సరిత బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చైర్పర్సన్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, మాజీ మంత్రి లక్ష్మణ్ బాపూజీ నిజాం

నిరంకుశ వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేశారని పేర్కొన్నారు. కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మహిళల ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్ష

ముస్తాబాద్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి):
ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో ఆదివారం రోజున ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ముస్తాబాద్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, సీసీ

రమేష్, సీఏలు, గ్రామంలోని అన్ని వీవో అధ్యక్షులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్షలో పాల్గొన్నారు. మహిళల్లో విద్య, అక్షరాస్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు నిరంతర అభ్యాసం పట్ల ఆసక్తిని పెంచేందుకు ఉల్లాస్ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బంది, వీవో అధ్యక్షులు సహకరించారు.

మహిళలు ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్ష

ముస్తాబాద్, సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి):
ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సీసీ వరలక్ష్మి, వీవోఏలు, సంఘ సభ్యులు, ఆశా కార్యకర్తలు, గ్రామంలోని అన్ని వీవో అధ్యక్షులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్షలో పాల్గొన్నారు. మహిళల్లో విద్య, అక్షరాస్యతపై అవగాహన పెంపొందించడంతో పాటు నిరంతర అభ్యాసం పట్ల ఆసక్తిని పెంచేందుకు ఉల్లాస్ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బంది, వీవో అధ్యక్షులు, సంఘ సభ్యులు సహకరించారు.

సింగరేణి సంస్థ డైరెక్టర్ కలిసిన ఐఎన్‌టీయూసీ వైస్ కోటి

సత్తుపల్లి సెప్టెంబర్27(ప్రజా జ్యోతి) సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. జనక్ ప్రసాద్ సూచన మేరకు, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ ద్వారా కోటేశ్వరరావు సింగరేణి సంస్థ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లును కలిసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఏరియాకు సంబంధించిన పలు సమస్యలు, అభివృద్ధి అంశాలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 2026 ఫిబ్రవరి 1న ప్రత్యేక అనుమతితో ప్లేడే నిర్వహించిన 61 మంది ఈపీ ఆపరేటర్ల ప్లేడే మస్టర్‌ను వెంటనే నమోదు చేయాలని కోరారు. సత్తుపల్లి ఓసీ-3 బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సత్తుపల్లి ఏరియా ఆవిర్భవించిన నేపథ్యంలో సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల సౌకర్యార్థం గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్, పార్క్, ఓపెన్ జిమ్, ఏరియా హాస్పిటల్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి ఏరియా జీఎం కార్యాలయంలో అన్ని విభాగాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, కార్మికులకు అవసరమైన పరిపాలనా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకుని సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఇక్బాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో చదవాలి..విజయం సాధించాలి: డాక్టర్ మట్టా

సత్తుపల్లి సెప్టెంబర్27(ప్రజా జ్యోతి) లక్ష్యంతో చదివితే విజయం సాధించవచ్చు అని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జేవియర్ డిగ్రీ కళాశాలలో కెరియర్ గైడెన్స్,జెకెసి ఆధ్వర్యంలో నిర్వహించిన కానిస్టేబుల్..2026 మాక్ టెస్టు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,లక్ష్యంతో చదివితే విజయం సాధించవచ్చని, ఏదైనా కష్టపడితేనే ఫలితం వస్తుందని, గోల్ పెట్టుకుని చదవటం వలన విజయం మీదే అవుతుందని, దీని ద్వారా భవిష్యత్తు, సమాజానికి,తల్లిదండ్రులకు గొప్ప పేరు వస్తుందని విద్యార్థులకు హితబోధ చేశారు. మాక్ టెస్టు అక్టోబర్ 3 న శనివారం నిర్వహిస్తున్నారని, దీని ద్వారా పరిజ్ఞానం పెరుగుతుందని,ప్రతి ఒక్కరూ హాజరై లోటుపాటులను తెలుసుకొని, భవిష్యత్తుకు సరళమైన మార్గాన్ని ఎంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,కమల్ పాషా, మలిరెడ్డి మురళి రెడ్డి, కళాశాల సిబ్బంది విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

సాలి కుటుంబాన్ని పరామర్శించిన మట్టా

సత్తుపల్లి సెప్టెంబర్27(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన సాలి వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన దశదినకర్మ ఆదివారం కావడంతో,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, ఖలీల్, సాలి వాసు దేవరావు, కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు ఉన్నారు.

ఉద్యోగుల ఆరోగ్య పథకం వెల్నెస్ సెంటర్‌లో
ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ఖమ్మంలోని ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్‌లో తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు
- సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు దరఖాస్తు ఫారంలు జారీ
- అక్టోబర్ 12 సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈ హెచ్ ఎస్ వెల్నెస్ సెంటర్,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి,ఖమ్మంలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ -- 01 రాజ-+, డెంటల్ డాక్టర్ -- 02 రాజ-+, ఫిజియోథెరపిస్ట్, 02 రాజ-+, దీజ-ూా-+ పోస్టులతో పాటు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు 01 రాజ-+-××, నర్సింగ్ ఆఫీసర్ -03 దీజ-ూా-+,రాజ-+, ౣఘణ-ఎఱంఋశ్రీ, ఫార్మసిస్ట్ - 02 రాజ-+, దీజ-ూా-+ పోస్టులను భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు ఫారంను సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 12 సాయంత్రం 4.00 గంటలలోపు సమర్పించాలని సూచించారు. నియామక ప్రక్రియ నిర్దేశిత నిబంధనలు,అర్హతలు,రిజర్వేషన్, ఇతర నియమ నిబంధనలకు లోబడి, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నియామకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారములు, నిబంధనలు, షరతుల కోసం www.gghkhammam.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వర్షాల నేపథ్యంలో
అందుబాటులో 24 గంటలూ కంట్రోల్ రూమ్

- జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 27 ,(ప్రజా జ్యోతి) జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ మరో ఐదు రోజుల పాటు వర్ష హెచ్చరికలు జారీ చేసినందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు, వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఐడీఓసీలో 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఐడీఓసీలోని జి--19 గదిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08744-241950 నంబర్‌తో 24ఐ7 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. వివిధ శాఖలకు చెందిన సిబ్బందిని మూడు షిఫ్టుల్లో విధులకు నియమించి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అత్యవసర సమాచారాన్ని వెంటనే సంబంధిత అధికారులకు చేరవేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి ఫోన్ కాల్‌ను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సమస్యకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖ అధికారులకు వెంటనే తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాలు, వరదల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలు వర్షాలు, వరదలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో 08744-241950 కంట్రోల్ రూమ్ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.

పట్టణ ప్రజల అభివృద్దే ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే రాగమయి

- రూ..3 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

సత్తుపల్లి సెప్టెంబర్27(ప్రజా జ్యోతి) సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్దే ప్రధాన లక్ష్యమని శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఇటీవల మున్సిపాలిటీలో 6 వార్డుల్లో కలిపి సుమారు 3 కోట్ల రూపాయలు తో అభివృద్ధి పనులు ఆదివారం ఆమె ప్రారంభించారు. మున్సిపాలిటీలో 7 వ వార్డ్ లో రూ..50 లక్షలు రూపాయలు తో 9 వ వార్డ్ లో రూ.. 41 లక్షలు రూపాయలు తో 16 వ వార్డ్ లో రూ..40 లక్షలు రూపాయలు తో 19 వ వార్డ్ లో రూ..50 లక్షలు రూపాయలు తో,20 వ వార్డ్ లో రూ..50 లక్షలు రూపాయలు తో రూ.. 23 వ వార్డ్ లో 50 లక్షలు రూపాయలు తో మొత్తం 6 వార్డ్ లు కలిపి సీసీ రోడ్లు, డ్రైనేజి నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా 3 కోట్లు రూపాయలు తో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఏ లోటు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించి రక్షణగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే నాని అన్నారు. ఏదైనా అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రతి నిరుపేద అభివృద్ధి చెందేది కాంగ్రెస్ పార్టీలోనే,సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ విధంగా సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి బట్టి , మంత్రి తుమ్మల పొంగులేటి గారికి ప్రజలు తరుపున ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సీనియర్ నాయకులు బొంతు వేణు సుమలత,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ విరివాడ అపర్ణ భూషణం, షరీఫ్, కర్నాటి విజయ్ కుమారి, దేవ జ్యోతి,తోట సుజాల రాణి,దేవి స్వీట్స్ శ్రీను, జగన్నాథం శ్రీను, శరత్, మట్టా ప్రసాద్, హకీమ్, పర్స రాము , పట్టణ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు , సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్, ప్రజలు,లబ్ధిదారులు,మహిళలు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు చిరస్మరణీయం

- జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి) ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ప్రజా జీవితంలో విశిష్ట సేవలు అందించారని, ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆదివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1969లో జరిగిన తొలి దశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధన కోసం దీక్ష చేపట్టడంతో పాటు తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకుని ఉద్యమానికి అండగా నిలిచారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన ఆస్తులను సైతం దానం చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలు, సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆయన చూపిన సేవా, త్యాగ మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.విజయలక్ష్మి , వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, బీసీ సంఘ నాయకులు చిప్పా శ్రీనివాస్, ఇమ్మడి ఉదయ్ కుమార్, మోత్కూరి ధర్మారావు, బి సత్యనారాయణ, గమలాపురం సత్యనారాయణ, కొదుమూరు సత్యనారాయణ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో కొత్తగూడెం జిల్లాకు 26 పథకాలు

కొత్తగూడెం కలెక్టరేట్,సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 26 పతకాలు సాధించి జిల్లా పేరు రాష్ట్రస్థాయిలో నిలబెట్టారు , ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ విజేతల వివరాలను ఇక్కడ వెల్లడించారు, అథ్లెట్స్ చాంపియన్ పోటీలో 12 బంగారు, 8 రజత, 6 కాంస్య పతకాలు ఉన్నాయన్నారు, ఈ సందర్భంగా పతాక విజేత లను అథ్లెటిక్స్ కోచ్ లు పి. నాగేందర్, డి. మల్లికార్జున్ రావు, భద్రాచలం కోచ్ జే. గిరి ప్రసాద్ లను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. సారంగపాణి, జాతీయ కోచ్ ద్రోణచారి అవార్డు గ్రహీత నాగపూరి రమేష్, జిల్లా క్రీడలు అధికారి మ్. పరంధామ్ రెడ్డి అభినందనలు తెలిపారు. వివిధ విభాగాల్లో విజయం సాధించిన అథ్లెట్లు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చర్లకు చెందిన ఎం. శ్రీ విద్యా దొర 100 మీటర్ల హర్డిల్స్ లో బంగారు పతకశీ, సక్. ముబీన్ షాట్ పుట్ లో ,బంగారు పతకశీ,కరకగూడెంకు చెందిన తోలేం శ్రీ తేజ 100 మీటర్లు హర్డల్స్ లో బంగారు పతకం సాధించారు. కొత్తగూడెంకు చెందిన సక్. రియాజ్ పాషా షాట్‌పుట్‌లో బంగారు పతకం మరియు డిస్కస్ త్రో లో రజిత పతకం, మధు ప్రియ జావీలిన్ లో బంగారు పతకం, ఎష్ట. వేదశ్రీ, షాట్ పుట్ లో కాంశ్య పతకం సాధించారు. దుమ్ముగూడెం కు చెందిన సాయి ఆదిత్య 600 మీటర్లు పరుగు పందెం లో బంగారు పతకం,పాల్వంచ కు చెందిన ర్. అభినవ్ నాయక్ హై జంప్ , డెకతలాన్ లో రెండు బంగారం పతకలు, మ్. పవన్, హై జంప్ లో బంగారు పతకం మరియు 400 మీటర్ల ల హర్డల్ లో కాంశ్య పతకం, మ్. దివ్య, లాంగ్ జంప్ లో బంగారు పతకం , 400 మీటర్ పరుగు పందెం లో కాంశ్య పథకం స్. అక్షిత, డిస్కస్ త్రో లో బంగారం పథకం , జావీలిన్ లో రజిత పతకం,సిద్ద వినయ్ హై జంప్ లో రజిత పతకం, బి. పల్లవి హై జంప్ లో రజిత పతకం, బి. సౌమ్య, జావీలిన్ త్రో లో కాంశ్య పతకం, భద్రాచలం కు చెందిన ఎస్కే. అమ్రిన్ షాట్ పుట్ లో బంగారు పతకం ,జావెలిన్ త్రో లో రజిత పతకలు సాధించారు. కె. నవ్య, జావీలిన్ త్రో లో రజిత పతకం,బి. పృథ్వీక జావెలిన్ త్రో లో కాంశ్య పతకం, అశ్వారావుపేట కు చెందిన స్. గౌరి డిస్కస్ త్రో లో రజిత పతకం, గోవింద్ కుమార్, షాట్ పుట్ లో కాంశ్య పతకం, ఇల్లేందు కు చెందిన బి. హర్షిని హై జంప్ లో రజిత పథకాలను కైవసం చేసుకున్నారు.

12 ఏళ్ల రోహిత్ వైద్యానికి మరో రూ.5 వేలు చేయూత

- సమాచారం గ్రూప్ సభ్యుల సహకారంతో బాబు వైద్యానికి 45 వేలు తక్షణ సాయం

భద్రాచలం, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి): ఆదర్శనగర్ కాలనీకి చెందిన రోహిత్ అనే 12 ఏళ్ల బాలుడి అత్యవసర వైద్యానికి సమాచారం గ్రూప్ సభ్యులు మరోసారి తమ చేయూతను అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. శనివారం రాత్రి గ్రూప్ సభ్యుల సహకారంతో రూ.40 వేల ఆర్థిక సాయం అందించిన విషయం తెలిసిందే. కాగా, సమాచారం గ్రూప్ సభ్యులు, జిమ్ రవి, ఐటీసీ టీచర్స్ కాలనీ వాసుల సహకారంతో ఆదివారం ఉదయం మరో రూ.5 వేల ఆర్థిక సాయాన్ని రోహిత్ కుటుంబ సభ్యులకు అందజేశారు. దీంతో ఇప్పటివరకు బాలుడి వైద్య ఖర్చుల కోసం సమాచారం గ్రూప్ తరఫున మొత్తం రూ.45 వేల సాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

రామయ్య సేవలో టీటీడీ పాలక
మండలి సభ్యులు అక్కిన ముని కోటేశ్వరరావు

భద్రాచలం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామివారిని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలక మండలి సభ్యులు అక్కిన ముని కోటేశ్వరరావు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో, సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్తంభం వద్ద నమస్కరించుకుని అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరంఆలయ అర్చకులు ఆయనకు వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దేవస్థానం విశేషాలు, పూజా కార్యక్రమాల వివరాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కే. దామోదర్‌రావు, ఏఈవో శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- ఐటీడీఏ పీఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

భద్రాచలం, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి): భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ పిఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఆదివారం వారు ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను లిఖిత పూర్వకంగా అందజేయాలని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించే ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్రమాలకు సంబంధిత ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయాల్లోని సమావేశ మందిరాలకు తప్పనిసరిగా హాజరు కావాలని పీఓ బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట స్పష్టం చేశారు.

ఎర్ర సాయి శ్రీ కృతిని సన్మానించిన గ్రాడ్యుయేషన్ అసోసియేషన్

ఎంబీబీఎస్ ఉచిత సీటు (కేటగిరీ-A) సాధించిన సదాశివపేట పట్టణానికి చెందిన ఎర్ర సాయిశ్రీకృతిని సదాశివపేట గ్రాడ్యుయేషన్ అసోసియేషన్

సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన ఎర్ర వీరేందర్ గౌడ్, శివలీల దంపతుల కుమార్తె సాయిశ్రీకృతి ఇటీవల విడుదలైన ఫలితాల్లో ప్రతిభ చాటి ఎంబీబీఎస్ సీటు కైవసం చేసుకుంది.
ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు విశాల్ మాతలాడుతూ.. విద్యార్థులు దృఢ సంకల్పంతో ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులకు, దేశానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సాయిశ్రీకృతి వైద్య విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఎర్ర పరమాత్మ గౌడ్, రాధాకృష్ణ, రామకృష్ణ, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ ఘటనలో స్టాఫ్ నర్స్ ప్రమీల పరిస్థితి విషమం

హైదరాబాద్ నిమ్స్ కు తర లింపు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27, (ప్రజా జ్యోతి)

తన ప్రాణాలను పణంగా పెట్టి చిన్నారులను కాపాడి న నర్స్ పరిస్థితి విషమంగా మారింది.ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో ఇటీవల జరిగిన పిల్లల వార్డులో జరిగిన అ గ్ని ప్రమాదంలో వారిని కా పాడిన కీలకమైన వ్యక్తి స్టా ఫ్

నర్స్ ప్రమీల పరిస్థితి వి షమించడంతో ఆదివారం రాత్రి హైదరాబాద్ నిమ్స్ ఆ సుపత్రికి తరలించారు. అ గ్ని ప్రమాదం జరిగిన సమ యంలో పొగలతో నిండి ఉ న్న గదిలో పిల్లలందరిని కా పాడుతూ సాసోపేతంగా వి ధులు నిర్వహించినటు వం టి స్టాఫ్ నర్స్ గత వారం రో జులుగా ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.దీంతో ఊపిరితిత్తుల్లో వాటర్ నిల్వ కావడం కెమికల్స్ తో ఇన్ఫెక్ష న్ కావడం లివర్ పై ప్రభా వం పడటంతో పరిస్థితి విష మించింది. దీంతో వైద్యుల సూచన మేరకు హైదరాబా ద్ లోని నిమ్స్ ఆసుపత్రికి త రలించారు. వీరికి ఆది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రమీలను పరామ ర్శించి వారి కుటుంబానికి భ రోసానిచ్చారు. నిమ్స్ డైరెక్ట ర్ తో ఆరోగ్య శాఖ మంత్రి తో ఫోన్ కాల్ లో మాట్లాడిం చి మెరుగైన వైద్యం అందిం చాలని ఆయన సూచించా రు. ఇందులో దళిత్ శక్తి ప్రో గ్రాం రాష్ట్ర కన్వీనర్ అగ్గి మ ల్ల గణేష్, రిమ్స్ డైరెక్టర్ తో డిఎం &హెచ్ఓ ఉన్నతాధి కారులతోనూ మాట్లాడించి మెరుగైన చికిత్సలు అం దించాలని కోరారు.

నేటినుండి ఎమ్మెల్సీ ఓటరు నమోదు

రంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ల నమోదు ప్రక్రియకు ఎన్నికల సంఘం అధికారులు నేడు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ ఏడాది నవంబర్ 1 నాటికి డిగ్రీ పూర్తి చేసి మూడేళ్ల కాలం పూర్తయిన పట్టభద్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఇందుకు గానూ ఓటరు వివరాలతో కూడిన ఫారం-18 నింపాల్సిన ప్రక్రియ ఉంటుంది. నవంబర్ 6వ తేదీ వరకు ఓటర్ల నమోదుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.డీఈవోలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోల ఆఫీస్ల వద్ద ఫారం-18 పత్రాలను అందుబాటులో ఉంచనున్నారు. పోస్టు ద్వారా కూడా ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు అప్లికేషన్లను పంపించవచ్చు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లో ఆన్‌లైన్ ద్వారా కూడా అప్లికేషన్ ఫారాన్ని సమర్పించే వెసులుబాటు ఉంది. వరంగల్-ఖమ్మం-నల్గొండ, మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గడువు 2027 మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 17న ఓటర్ల జాబితా షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు విడుదల చేశారు. రెండు పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకు రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఎమ్మెల్సీ స్థానాలను ప్రధాన పార్టీలు కీలకమైన సవాలుగా తీసుకుంటున్నాయి. ఇప్పటికే ఓటర్ల నమోదుకు చేపట్టాల్సిన వ్యూహాలపై ప్రధాన పార్టీలు ఎక్కువగానే దృష్టి సారించాయి. ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసే విధంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని గ్రామాల వారీగా డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తయిన వారిని పార్టీల నాయకులు గుర్తిస్తున్నారు. మండల కేంద్రాల్లో ప్రత్యేక ల్యాప్‌టాప్‌లతో శిబిరాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో వారి పేర్లను నమోదు చేసేలా ముమ్మర సన్నాహాలు చేస్తున్నారు.

నల్లమల్ల అడవిలో జంతు వుల కంటే దారుణంగా చెం చుల బతుకులు

ఐదో షెడ్యూల్ అమలు లో ఉన్న చట్టాలను కాల రాస్తు న్న ఆటవిశాఖ అధికారులు

చెంచుల అస్తిత్వం కోసం పో రాటం చేస్తాం

తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షు లు డాక్టర్ అరుణ్ కుమార్

వర్కింగ్ ప్రెసిడెంట్ పుర్క బాపూరావు

సేప్టెంబర్ 30 న మన్ననూరు ఐటిడిప ముట్టడి

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 27,(ప్రజా జ్యోతి) : ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తీర్మానంలో భాగంగా రాష్ట్రవ్యాప్త ఐటిడిఎ ముట్ట డి కార్యక్రమం చేపట్టడం జ రుగుతుందని, దానిలో భా గంగా సెప్టెంబర్ 7 ఎటూరు నాగారం(ఉమ్మడి వరంగ ల్) సెప్టెంబర్ 16 ఉట్నూరు (ఉమ్మడి అదిలాబాద్) సె ప్టెంబర్ 21 భద్రాచలం (ఉ మ్మడి ఖమ్మం) జిల్లాలోని ఐటిడీల ముట్టడిలను విజ యవంతం చేసిన అనంత రం సెప్టెంబర్ 30న మన్న నూరు ఐటిడిప ముట్టడి కార్యక్రమంలో భాగంగా తు డుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కు మార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూరక బాబురావు అదిలా బాద్ తుడుం దెబ్బ జిల్లా అ ధ్యక్షులు పెందూరు దాది రా వు, భద్రాద్రి కొత్తగూడెం జి ల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూ నం వరప్రసాద్ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లబోయి న లక్ష్మణరావు, తదితర ఆ దివాసి విద్యార్థులు చెంచు పెంటలలో గత రెండు రో జులుగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 సంవత్సరాల అ యిన పార్టీలు మారుతున్నా యి తప్ప ఆదివాసుల బతు కులు మారటంలేదని, ఐదో షెడ్యూల్ ప్రాంత హక్కులు పీసా చట్టం 1/70 చట్టం కా లరాయ బడుతుందని అ న్నారు. చెంచు పెంటలలో దుర్భర జీవనం 79 ఏళ్ల స్వ తంత్ర భారతదేశంలో నేటికీ ఉండటం ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవలసిన విష యం అన్నారు. ఒక మనిషి కి కావలసిన ప్రాథమిక అవ సరాలు కనీస కూడు, గుడ్డ, విద్యుత్తు, రోడ్డు సౌకర్యం అంగన్వాడి, పాఠశాల వై ద్యం నేటికీ చెంచు పెంటల లో లేకపోవడం దారుణమ ని అన్నారు.ఈ అభివృద్ధిని అటవీశాఖ ఘోరంగా విస్మ రిస్తుందని, భారత రాజ్యాం గంలో ఐదో షెడ్యూల్ ప్రాం తంలో రాష్ట్రపతి గెజిట్ ప్ర త్యేక షెడ్యూల్ గ్రామాలుగా ఉన్న చెంచు పెంటలలో అ టవీశాఖ చట్ట ఉల్లంఘనకు పాల్పడి అడవికి దూరం చే స్తుందని అన్నారు. చెంచు పెంటలకు వెళ్లకుండా గేట్లు బిగించారని అన్నారు. ఆది వాసీలు పుట్టిన నెలలో ఆది వాసీలకు ఆంక్షలు పెట్టి కనీ సం మనుషుల్లా కూడ చూ డటం లేదు అన్నారు. భార త రాజ్యాంగం ఇక్కడ అమ లు లో ఉందా లేదా అర్థం కాలేదు అన్నారు. అటవీ శాఖ పూర్తిగా చట్ట ఉల్లంఘ న పాల్పడుతుందని అ న్నారు. దీనిపై రాష్ట్ర ప్రభు త్వం సమీక్ష చేసి ఆదివాసి చట్టాల ప్రకారం ప్రతి చెంచు గ్రామాలకు మౌలిక సదు పాయాలు కల్పించాలని అన్నారు.మన్ననూరు ఐటీ డీఏ ప్రత్యేకంగా సెంచుల అ భివృద్ధికున్న అధికారులు సెంచుల అభివృద్ధి గాలికి వదిలేసారని అన్నారు. చెం చు తెగ భారతదేశంలో ప్రి మిటివ్ ట్రైబల్ గ్రూప్ కిం ద గుర్తించబడిన తెగ కేంద్రం నుండి రాష్ట్రం నుండి ప్రత్యే క నిధి ఐటిడిఏ ద్వారా ఈ తెగకు ఖర్చు చేయాలి. అ యినప్పటికీ పిటిజి లకు కావలసిన అభివృద్ధి పలా లని కూడ దుర్వినియోగం చేస్తూ చెంచులను మోసం చేస్తున్నారని అన్నారు. ప్ర త్యేక పిటిజి పీఓ నిర్మాణం చేయాలి కానీ అది కూడా వి స్మరించారని అన్నారు. ని జాం కాలంలోనే కొమరంభీం పోరాటం తర్వాత షెడ్యూల్ ఏరియా లుగా ప్రత్యేక కలెక్ట ర్ చేత పరిపాలిం చబడిన చెంచులు నేడు ఈ తెలంగా ణలో ఆగమైపో యారని అ న్నారు.చెంచులకు అండగా రాష్ట్రంలో తుడుం దెబ్బ ఉం ది అని, ఖచ్చితంగా చెంచు జాతి అస్తిత్వం కోసం పోరా టాలు చేయటంలో భాగంగా చలో వన్ననూరు ఆదివాసి మార్చ్, ముట్టడి కార్యక్రమం తుడుం దెబ్బ తీసుకుందని పేర్కొ న్నారు.

రైతన్నకు కాంగ్రెస్ ఇచ్చిన మాట

ఏమైంది?

మొదటిపేజీ తరువాయి..

ఎకరాల భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పడం నిరాధారమని కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్రమేనని స్పష్టం చేశారు. "ఆ 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాలు ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్‌లో ఉన్నాయి? ఆ వివరాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. రుజువు చేయలేకపోతే సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ.3,313 కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ.20 వేలకు పెంచామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళారులకు కట్టబెట్టి నేతన్నల ఉపాధిని దెబ్బతీసిందని ఆరోపించారు. "నేతన్నల బకాయిలు రూ.60 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారు? నిలిపివేసిన 10% యార్న్ సబ్సిడీ, రూ.5 లక్షల నేతన్న బీమా ఎప్పుడు పునరుద్ధరిస్తారు? తేదీలు ప్రకటించాలి" అని ప్రశ్నించారు. వీవింగ్ పార్క్, అపరెల్ పార్క్ ప్రారంభించి కార్మికులను యజమానులుగా మార్చే ప్రణాళికలను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని నిలదీశారు. రైతుబంధును రూ.15 వేలకు పెంచుతామని, కౌలు రైతులకు కూడా ఇస్తామని హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. "ఎగ్గొట్టిన రైతుబంధు బకాయిలు, రూ.2 లక్షల రుణమాఫీ సంపూర్ణ అమలు, నిలిచిపోయిన రైతుబీమా పునరుద్ధరణ ఎప్పుడు చేస్తారు? స్పష్టమైన తేదీలు ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రూ.1,604 కోట్లతో చేపట్టిన మల్కపేట రిజర్వాయర్ నుంచి అప్పర్ మానేరుకు నీటిని ఎప్పుడు తరలిస్తారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో సిరిసిల్లను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చామని, రూ.400 కోట్లతో మంజూరైన జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కాలేజీకి నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. రూ.1,564 కోట్లతో సిరిసిల్ల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.40 కోట్ల బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఆసరా పెన్షన్లను రూ.4 వేలకు ఎప్పుడు పెంచుతారని, 33 నెలలుగా మహిళలకు బాకీ ఉన్న రూ.82,500 మహాలక్ష్మి సాయం, కల్యాణలక్ష్మి తులం బంగారం హామీ ఏమైందని నిలదీశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థినులకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు రూ.12 వేల సాయం వంటి హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చే హామీ, నిలిపివేసిన గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ, దళితబంధు, బీసీబంధు పథకాలను ఎప్పుడు పునరుద్ధరిస్తారో చెప్పాలని కోరారు. చైతన్యానికి ప్రతీక అయిన సిరిసిల్ల గడ్డపైకి వస్తున్న ముఖ్యమంత్రి, ప్రజల పక్షాన తాము లేవనెత్తిన ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పి, తన పర్యటనకు సార్థకత చేకూర్చాలని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

15,000 పరుగుల మైలురాయి

మొదటిపేజీ తరువాయి..

తరపున ఆడే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని తెలిపాడు. ప్రస్తుతం తన కెరీర్‌లో ఈ దశలో ఆటలో సరికొత్త వెర్షన్‌ను ఆవిష్కరించుకోవాలని సవాలుగా తీసుకున్నానని కోహ్లీ చెప్పాడు. "శారీరకంగా ఫిట్‌గా ఉండటం వల్ల మానసికంగా స్వేచ్ఛగా ఆడగలుగుతున్నాను. నా నిలకడకు ఇదే కారణం. ఒక ఫార్మాట్‌కే పరిమితం కావడం వల్ల 2027 ప్రపంచకప్‌పై నా లక్ష్యాలకు మరింత స్పష్టత వచ్చింది" అని వివరించాడు. యువ ఆటగాళ్లు బయటి విషయాలను పట్టించుకోకుండా, ప్రతి మ్యాచ్‌ను చివరి మ్యాచ్‌లా భావించి ఆడాలని సూచించాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (110)తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పడంపై కోహ్లీ హర్షం వ్యక్తం చేశాడు. గిల్‌కు ఆటపై సరైన దృక్పథం ఉందని, అందుకే అతను జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడని ప్రశంసించాడు.

ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఇవ్వకుండా నిద్రపోతున్నారు

మొదటిపేజీ తరువాయి..

తెలుసుకున్నారు. పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. పత్తి రంగుమారిందని, కనీసం క్వింటాకు రూ.4 వేల ధర పలికే పరిస్థితి లేకుండా పోయిందని వాపోయారు. ఆదివారం కొల్లాపూర్‌లో ఓ కార్యక్రమానికి హాజరై హైదరాబాద్ తిరిగి వెళుతుండగా దేశీటిక్యాల వద్ద రైతులు కేటీఆర్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. పత్తి పంటలు భారీగా దెబ్బతిన్నాయని, మక్క పంటకూ తీవ్ర నష్టం కలిగిందని రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. వారి విజ్ఞప్తి మేరకు పంటలను పరిశీలించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ రెండెకరాల్లో మక్క సాగు చేసేందుకు 2 లక్షల అప్పు చేసి పెట్టుబడి పెట్టానని రైతు శేఖర్‌రెడ్డి చెప్పాడని, పెట్టుబడి అంతా పోయిందని కన్నీటిపర్యంతమయ్యాడని పేర్కొన్నారు. రైతులు శేఖర్‌రెడ్డి, లక్ష్మయ్య, యాదమ్మ తదితరులు తమకు జరిగిన నష్టం గురించి వివరించారని, ఉమ్మడి పాలమూరు రైతులంతా ఇదే దుస్థితి ఎదుర్కొంటున్నారని తెలిపారు. నీళ్లు లేకపోవడమే కారణమని రైతులంటున్నరని చెప్పారు. గోదావరి, కృష్ణాలో నీళ్లు పుష్కలంగా ఉన్నా.. 248 టీఎంసీల నీటి లభ్యత ఉన్నా సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.వాతావరణ నిపుణులు ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో పడకపోవచ్చని ముందుగానే హెచ్చరించినా అందుబాటులో ఉన్న నీటిని ఒడిసిపట్టి చెరువులు నింపడం, కాలువలకు మళ్లించేందుకు ఎత్తిపోతలు చేపట్టాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను పూర్తి సామర్థ్యంతో నడుపడం లేదని విమర్శించారు.

నీళ్లిస్తే పంటలు పండుతాయని, రైతుల నుంచి కొనాల్సి వస్తుందని, మద్దతు ధర, బోనస్, యూరియా, విద్యుత్తు తదితర అంశాలపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాల్సి వస్తుందనే సాగునీరివ్వడం లేదని దుయ్యబట్టారు.రైతులు విద్యుత్తు సమస్యలను కూడా తన దృష్టికి తెచ్చారని, సాయంత్రం 7 దాటితే సింగిల్ ఫేజ్ కరెంటే వస్తున్నదని, మోటర్లు నడిచే పరిస్థితి ఉండటం లేదని బాలపీరు అనే రైతు చెప్పారని కేటీఆర్ వివరించారు. ఓవైపు రైతుబంధు ఇవ్వడం లేదని, మరోవైపు కరెంట్, నీళ్లు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో జూరాల, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల ద్వారా ఉమ్మడి

పాలమూరులో సుమారు 8.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు. చెక్‌డ్యామ్‌లు నిర్మించి, చెరువులు నింపడంతో భూగర్భజలాలూ పెరిగాయని, ప్రస్తుతం పాలమూరు ప్రాంతం ఎండిపోతున్నదని, అయినా కృష్ణానీటిని ఏపీకే తరలిస్తున్నారని చెప్పారు. అధికార బలంతో కొన్ని వానపాములు కూడా నాగుపాముల్లా బుసలు కొడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నీ గమనిస్తున్నామని, టైం వచ్చినప్పుడు అందరి లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పటోళ్ల కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన చేరికల కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పని అయిపోయిందన్నారు. కారు గుర్తు మీద గెలిచి రేవంత్‌రెడ్డి పంచన చేరారని, ఎందుకు చేరారో తెలుసన్నారు. ఘన్సిమియాగూడలోని భూముల కోసమా? సుల్తాన్‌పూర్ కోసమా? దేనికి పోయారో మాకు తెలుసన్నారు. ఎవరినీ విడిచిపెట్టబోమని, అందరి లెక్కలూ తేలుస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడెక్కడైతే లుచ్చా పనులు చేస్తున్నారో.. ఎవరెవరైతే రెచ్చిపోతున్నారో.. ఎక్కడ అమ్ముడుపోయి వ్యవహారం చేస్తున్నారో.. అన్నీ తెలుసన్నారు. ఎవ్వరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అన్నింటికీ టైం వస్తదని, అప్పుడు ఏం చేయాలో చేసి చూపిస్తామన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా శంషాబాద్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి కేటీఆర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఆయన మలిదశ ఉద్యమంలో సైతం ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. ఆయన సేవలు తెలంగాణ సమాజం ఎప్పుడూ మరిచిపోదని గుర్తు చేశారు.
రేవంత్ గద్దెనెక్కి మూడేళ్లవుతున్నా.. హైదరాబాద్‌లో ఒక్క కొత్త ఇల్లు కట్టకపోగా, ఉన్న ఇళ్లను కూలగొడుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. మమ్మల్నికార్తీక్ తీసుకొనిపోయిండు.. మూసీ దగ్గరకు పోయినం. హైదర్ షా కోట్, బాపూఘాట్ నుంచి కిందికి.. అక్కడ కాలనీవాళ్లందరూ మాకు సమస్య ఉంది. మా ఇండ్లు కూలగొడతరంటా.. ఇండ్లు రిజిస్ట్రేషన్లు వాళ్లే చేసిర్రు.. డబ్బులు కట్టించుకున్నరు.. మేం ఈఎంఐలు కడుతున్నం. మేం రోడ్డున పెడితే ఎక్కడ చావాలే.. ఏం చేయాలే దయచేసి రండి అంటే మేమంతా పోయినం. 3-4 కిలోమీటర్లు పాదయాత్ర చేసినం.. ఆ రోజు పాదయాత్ర చేసినం. నాకు బాగా గుర్తుంది. ఆ రోజు అక్కడుండే పిల్లలొచ్చి చెప్పారు.. అంకుల్ మా కిడ్డీ బ్యాంక్ తీసుకోండి.. రేవంత్ రెడ్డికి కమీషన్లు కావాలంటే కిడ్డీ బ్యాంక్ పైసలిస్తం. కానీ మా ఇండ్లు ఎందుకు కూలగొడుతున్నడు చెప్పండి.. ఎవరు చెప్పాలి సమాధానం.. మూసీ మంచిగా చేయడానికి రాదా.. ఇండ్లు కూలగొట్టకుండా చేయరాదా..? మన ప్రభుత్వంలో మనం అదే ప్రణాళిక రూపొందించినం. అద్భుతమైన ప్రణాళికలు వేసి రూ.16వేల కోట్లతో మూసీని ఎలా చేయవచ్చో మన ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించడమే కాకుండా కొంత పని కూడా మనం చేసేసినమన్నారు.
హైదరాబాద్‌లో 58, 59 జీవోల కింద 2 లక్షల మంది పేదలకు పట్టాలిచ్చి, లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టించిన నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ పునరుద్ఘాటించారు. రేవంత్ గద్దెనెక్కి మూడేళ్లవుతున్నా.. హైదరాబాద్‌లో ఒక్క కొత్త ఇల్లు కట్టకపోగా, ఉన్న ఇళ్లను కూలగొడుతున్నాడని ఫైర్ అయ్యారు. ఉన్న నగరం దోమల బెడదతో అల్లాడుతుంటే.. కొత్తగా 'ఫ్యూచర్ సిటీ' అని డ్రామాలు ఆడుతున్నాడని..ఖీమా పరిధిలోని కాంగ్రెసోళ్ల ఇళ్లు కూల్చే దమ్ము లేదు కానీ.. పేదోళ్ల ఇళ్లను మాత్రం రేవంత్ నిర్దాక్షిణ్యంగా కూలుస్తున్నాడని మండిపడ్డారు.

హెచ్-1బి వీసా నిబంధనల్లో సమూల మార్పులు..

వీసా మోసాలపై క్రిమినల్ దర్యాప్తులు!

కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంథోనీ డి ఎస్పోసిటో వీసా మోసాలను అరికట్టేందుకు రానున్న రోజుల్లో హెచ్-1బి వీసా జారీలో భారీ మార్పులు చేయనున్నట్లు ట్రంప్ ప్రభుత్వం తెలిపింది. విదేశీ కార్మికులు అక్రమంగా దేశంలో ప్రవేశిస్తున్నారన్న ఆరోపణలపై దర్యాప్తులను ముమ్మరం చేసింది. వచ్చే ఏడాదిలో హెచ్-1బి వీసా జారీలో సమూల మార్పులు జరగొచ్చని కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంథోనీ డి ఎస్పోసిటో స్పష్టం చేశారు.ఓ ఇంటర్వ్యూలో డి ఎస్పోసిటో మాట్లాడుతూ, "విదేశీ కార్మిక వీసా ప్రక్రియ 365 రోజుల తర్వాత చాలా భిన్నంగా కనిపించబోతోంది" అని పేర్కొన్నారు. విదేశీ కార్మికులపై వస్తున్న ఆరోపణలు, కార్మికుల శ్రమ దోపిడీ, మానవ అక్రమ రవాణాపై కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం దేశవ్యాప్తంగా దర్యాప్తును ముమ్మరం చేసిన సమయంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికా విదేశీ కార్మిక వ్యవస్థలో వాస్తవంగా ఏం జరుగుతుందో ప్రజలకు చూపించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇది కేవలం కాగితాల లెక్కల సమస్య కాదని ఆయన తేల్చిచెప్పారు. ఈ దర్యాప్తు కోసం నిధులు కూడా కేటాయించినట్లు తెలిపారు.లేబర్ ూ×+ ఇప్పటికే కఠిన చర్యలు ప్రారంభించింది. సెప్టెంబర్ 18న విడుదల చేసిన ప్రకటన మేరకు.. దర్యాప్తులో భాగంగా పలువురికి సెర్చ్ వారెంట్లను జారీ చేసింది. క్రిమినల్ దర్యాప్తు పూర్తయ్యే వరకు కాగ్నిజెంట్, క్లౌడెరా సంస్థలకు సంబంధించిన వీసా దరఖాస్తులను కూడా నిలిపివేసినట్లు ఆ శాఖ వెల్లడించింది.హెచ్-1బి వీసాలపై పర్యవేక్షణ మరింత కఠినతరం చేయాలని వైట్ హౌస్ భావిస్తుంది. సెప్టెంబర్ 18న జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల మేరకు.. హెచ్-1బి దరఖాస్తులను సమీక్షించేటప్పుడు, యజమానులు స్థానిక అమెరికా కార్మికులను తొలగించే చర్యలు చేపట్టారా? లేదా? అని పరిశీలించాలని కార్మిక, హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలను ఆదేశించింది. అంతేకాకుండా, హెచ్-1బి కార్మికుల ఎంట్రీపై పరిమితిని సెప్టెంబర్ 21, 2027 వరకు పొడిగించింది. కొన్ని మినహాయింపులకు లోబడి, అమెరికా బయట ఉన్న కార్మికుల కోసం దాఖలు చేసే పిటిషన్లకు సాధారణంగా 100,000 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిబంధనల మేరకు అతిపెద్ద ఐటీ అవుట్‌సోర్సింగ్ సంస్థల నుంచి హెచ్-1బిరిజిస్ట్రేషన్లలో 92 శాతం తగ్గుదల కనిపించిందని వైట్ హౌస్ నివేదికలు తెలిపాయి. హెచ్-1బి కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు డి ఎస్పోసిటో ప్రకటించనప్పటికీ, రాబోయే కాలంలో కంపెనీలపై జరిగే దర్యాప్తులు, కఠినమైన విధానాలు వీసా దారులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

నెత్తురోడిన సౌతాఫ్రికా వీధులు..

జోహన్నెస్‌బర్గ్, కేప్‌టౌన్ నగరాల సమీపంలోని టౌన్‌షిప్‌లలో దుండగులు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో మొత్తం 27 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 26 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ రక్తపాతంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. జోహన్నెస్‌బర్గ్ సమీపంలోని వెడెలా టౌన్‌షిప్‌లో ఉన్న ఒక బార్‌లో శనివారం రాత్రి జనం సందడిగా ఉన్న సమయంలో ఈ దారుణం జరిగింది. ఏకే-47 రైఫిళ్లు, అత్యాధునిక పిస్టళ్లతో ఆయుధాలు ధరించిన ఎనిమిది మంది దుండగులు ఒక్కసారిగా బార్‌లోకి చొరబడ్డారు. అక్కడున్న వారిపై ఎలాంటి కనికరం లేకుండా విచక్షణారహితంగా బుల్లెట్ల వర్షం కురిపించారు. ఈ దాడిలో ఘటనా స్థలంలోనే 17 మంది కుప్పకూలి మృతిచెందారు. మరో 15 మంది తీవ్ర గాయాలపాలవడంతో వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కాల్పుల శబ్దాలతో ఆ ప్రాంతమంతా భీతావాహ వాతావరణం నెలకొంది.ఈ దారుణం మరువకముందే, ఆదివారం తెల్లవారుజామున కేప్‌టౌన్ సమీపంలోని ల్యాండ్గే ప్రాంతంలో మరో కాల్పుల ఘటన వెలుగుచూసింది. అక్కడ ఉన్న ఒక దుకాణాన్ని లక్ష్యంగా చేసుకుని కొందరు సాయుధులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 10 మంది అక్కడికక్కడే మరణించగా, మరో 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ రెండు ఘోర సంఘటనలు జరగడానికి కొద్ది రోజుల ముందే దర్బన్ సమీపంలో ఒక ఇంట్లో జరిగిన ప్రైవేట్ పార్టీపై ముగ్గురు దుండగులు దాడి చేసి కాల్పులు జరిపిన విషయం విదితమే.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967